ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త

శనివారం 13, ఆగష్టు 2022 16 పేజీలు




# బాలిలో పొంగులేటి కుమార్తె పరిణయం

ప్రభాతవార్త ఖమ్మం : తెరాస రాష్ట్రష నాయకులు, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మాధురి దంపతుల కుమార్తె సప్నిరెడ్డి వివాహం రామసహాయం సురేందర్‌రెడ్డి మనుమడు అర్జున్ రెడ్డితో ఇండోనేషియాలోని బాలిద్వీపంలో శుక్రవారం రాత్రి అంగరంగవైభవంగా జరిగింది. ఈ వివాహ మహోత్సవానికి పొంగులేటి కుటుంబ సభ్యులతో పాటు రామసహాయం సురేందర్‌రెడ్డి కుటుంబసభ్యులు ఇతర ప్రముఖులు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.



# ఎక్కడైనా... ఎప్పుడైనా

## వాహన రిజిస్ట్రేషన్లు ఇక సులభతరం

- డిజిటల్ దిశగా రవాణాశాఖ అడుగులు
- కార్యాలయానికి రాకుండానే వాహన బదిలీలు
- టి-యాప్‌ద్వారా మరిన్ని సేవలు
- త్వరలో అందుబాటులోకి డిజిటల్ సేవలు

ప్రభాతవార్త, ఖమ్మం : రాష్ట్ర రవాణాశాఖ డిజిటల్ దిశగా వేగంగా అడుగులు వేస్తుంది. కార్యాలయానికి రాకుండానే ఎక్కడైనా.. ఎప్పుడైనా వాహన కొనుగోళ్ల బదిలీ ప్రక్రియ జరిగేలా ఆశాఖ ఈసేవలను త్వరలో అందుబాటులోకి తేబోతుంది. ఇప్పటి వరకు వాహన యాజమాన్యం బదిలీ ప్రక్రియ మాన్యువల్ పద్ధతిలో జరుగుతుండగా వాహనదారులు సంబంధిత వెబ్‌సైట్‌లో స్లాట్ బుక్ చేసుకుని ఫీజు చెల్లించి పత్రాలతో కార్యాలయానికి వెళ్లాల్సి ఉంటుంది. ఇక నుండి వాహన యజమాని తన పేరును వేరొకరికి బదిలీ చేయాలంటే ఆన్‌లైన్‌లోనే సునాయాసంగా బదిలీ చేసేందుకు ఆన్‌లైన్‌లో ఏర్పాట్లు చేయనుంది. రవాణా శాఖ మొత్తం 59 సేవల్లో 17 సేవలను ఆన్‌లైన్‌లో అందుబాటులోకి తెచ్చింది. అదే విధంగా యాజమాన్య బదిలీ సేవని కూడా ఆన్‌లైన్‌లో చేర్చి ఆర్టీఏ కార్యాలయాల చుట్టూ తిరిగే ఇబ్బందిని వాహనదారులకు, సిబ్బందికి పనిభారాన్ని తగ్గించనుంది. దీనికి సంబంధించిన క్షేత్రస్థాయి పరీక్షలను జరిపిన పిదప కొన్ని సాంకేతిక కారణాలతో ఆలస్యం అవతూ వస్తుందని లేదంటే ఈపాటికే అందుబాటులోకి వచ్చేదని రవాణాశాఖ అధికారులు అంటున్నారు.




2 లో..

# ఎవరిది ఈ పాపం..?

## అధికారుల ఒత్తిడితో మృత్యుఒడిలోకి చేరుతున్న ఔట్‌సోర్సింగ్ సిబ్బంది

కార్పొరేషన్, ప్రభాతవార్త : ఖమ్మం కార్పొరేషన్ అధికారుల ఒత్తిడితో మృత్యుఒడిలోకి ఔట్‌సోర్సింగ్ సిబ్బంది చేరుతున్నారు. నగర పాలక సంస్థ కార్యాలయంలో పనిచేసే ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల ప్రాణాలకు భద్రత కరవయైందనే చెప్పుకోవచ్చు. వరుసగా జరుగుతున్న మృత్యువాత సంఘటనలతో వరుసగా ఈ మధ్య కాలంలో ముగ్గురు ఔట్‌సోర్సింగ్ సిబ్బంది ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి.



2వపేజీలో...

# దేశాన్ని బానిసత్వంలోకి తీసుకెళుతున్న మోడీ

నల్లధనం, ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఏమయ్యాయి
మోడీ వైఫల్యాలపై సీఎల్పీ నేత భట్టీవిక్రమార్క ఫైర్
భట్టీవిక్రమార్క పాదయాత్రకు మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ సంఘీభావం
సీఎల్పీ నేతకు పోటీపడి రాఖీలు కట్టిన మహిళలు



2వపేజీలో...

వైరా, ప్రభాతవార్త: దేశానికి స్వాతంత్రం తీసుకొచ్చిన జాతిపిత మహాత్మాగాంధీని పట్టపగలు దారుణంగా హత్య చేసిన నరహంతకుడు గాడ్సే బిజెపి నేతలకు ఎలా నాయకుడయ్యాడో మోడీ సమాధానం చెప్పాలని సీఎల్పీనేత భట్టీవిక్రమార్క అన్నారు. 75వ స్వాతంత్ర వజ్రోత్సవాల సందర్భంగా సీఎల్పీ నేత భట్టీవిక్రమార్క చేపట్టిన ఆజాది కా గౌరవ్ యాత్ర నాల్గో రోజు శుక్రవారం కొణిజర్ల మండలం పల్లిపాడు నుంచి ప్రారంభమై వైరా చేరుకుంది.

# ఏజన్సీలో కుయుక్తులు

గిరిజనేతర రైతుల మధ్యన కుట్రలు
"ఎల్‌టిఆర్" బెదిరింపులతో చేజారనున్న పరిస్థితులు
సంయమనం పాటించకుంటే అందరికీ నష్టమే



అశ్వారావుపేట-ప్రభాతవార్త : ఓపక్క భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాల్లో ప్రజలంతా సంబరాల్లో మునిగితేలుతుంటే..,మరోవైపున అశ్వారావుపేట ఏజన్సీలో అనారోగ్యకర పరిస్థితులు అదుపుతప్పుతున్నాయి. జమ్మిగూడెం, మద్దికొండ, పరిసరాల్లోని కొందరు గిరిజనేతర రైతుల మధ్యన ప్రచ్ఛన్నయుద్ధం తారాస్థాయికి చేరుకుంటున్నది. పెద్దల్లా చెలామణి అవుతున్న వ్యక్తుల స్వార్ధ ప్రయోజనాలకోసం వాళ్ళల్లో వాళ్లే పెట్టుకుంటున్న కుంపట్లు.., మొత్తం గిరిజనేతర రైతుల ప్రయోజనాలకు విఘాతం కలిగే దుస్థితి దాపురించింది. 1/70 నిబంధనలకు విరుద్ధంగా ఈనాటికీ ఏజన్సీలో గిరిజనేతర రైతుల మధ్యన విచ్చలవిడిగా సాగుభూముల కొనుగోళ్ళు సాగుతూనే ఉన్నాయి.



2వపేజీలో...




# ఎక్కడైనా... ఎప్పుడైనా

మొదటి పేజీ తరువాయి

ఆర్టీఏ సేవల్లో ఎంతో ముఖ్యమైన విషయం యాజమాన్య బదిలీ. ఇది కీలకమైనది. తగిన జాగ్రత్తలు తీసుకోకుండా ఈ ప్రక్రియ అమలైందంటే దుర్వినియోగం అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్న అంశం ఈ యాజమాన్య బదిలీ ప్రక్రియ. ఎంతో కీలకమైన ఈ సేవను ఆర్టీఏ ఆన్‌లైన్‌లో ఏర్పాటు చేయటమే సాహసం అనుకుంటుంటే దాన్ని ఎక్కడైనా, ఎప్పుడైనా అనే పద్ధతిలో టీ-యాప్ ఫోలియో ద్వారా అందించనుండటం గమనార్హం. ఆన్‌లైన్‌లో ఈ సేవ అందుబాటులోకి వస్తే వాహనాన్ని వేరొకరికి అమ్మే వ్యక్తి, కొనుక్కునే వ్యక్తి ఇద్దరూ కార్యాలయానికి రాకుండానే వాహన బదిలీని చేసుకోవచ్చు. దీనికి మొదట వాహనాన్ని అమ్మిన వ్యక్తి టీ-యాప్ ఫోలియోలోకి వెళ్లి వాహన యాజమాన్య బదిలీ అనే సేవను సెలక్ట్ చేసి వాహన నెంబర్, అతని వివరాలతో పాటు ఎవరికైతే అమ్ముతున్నాడో వాహనం కొనుక్కునే వారి పేరు, చిరునామా ఎంటర్ చేయాలి. అనంతరం అమ్మినవ్యక్తి సెల్ఫీ ఫోటో ద్వారా సర్వర్‌లోని అతని వివరాలతో సరిపోల్చి చూసుకుంటారు. అంతా కరెక్ట్‌గా ఉంటే ఐడీ నెంబర్ జనరేట్ అవుతుంది.

ఆ ఐడీ నెంబర్‌ను కొనుగోలుదారుడికి ఇవ్వాలి. కొనుగోలుదారుడు టీ-యాప్‌లోకి వెళ్లి ట్రాన్స్‌ఫర్ ఆఫ్ ఓనర్‌షిప్ సర్వీస్‌ను క్లిక్ చేయడంతో అప్పటికే జనరేట్ చేసిన నెంబర్‌ను నమోదు చేయాలి. ఆ తర్వాత బండి కొంటున్న వ్యక్తికి సంబంధించిన డ్రైవింగ్ లైసెన్స్, ఎల్‌ఎల్‌ఆర్, ఆర్సీ వివరాలను పొందుపరచాలి లేని పక్షంలో ఆధార్ వివరాలు ఇవ్వాలి. అనంతరం ఆర్సీ, ఇన్సూరెన్స్, పొల్యూషన్, చిరునామా వివరాల తర్వాత ఫీజు చెల్లించమంటుంది. అనంతరం కొనుగోలు దారుడి వివరాలు ఆర్టీఏ కార్యాలయానికి చేరుతాయి. అక్కడి అధికారులు ఆన్‌లైన్‌లో కొనుగోలుదారుడి, విక్రయదారుడి వివరాలను సరిపోల్చుకుని వారం, పదిరోజుల్లో ఒరిజినల్ ఆర్సీ కార్డును ఇంటికి పోస్ట్ ద్వారా పంపిస్తారు.

ప్రస్తుతం ఫైనాన్స్ లేని వాహనాలకే పరిమితం చేస్తున్నారు. ఫైనాన్స్ వాహనాలకు నో అబ్జెక్షన్ పత్రాలను అడిగే ప్రక్రియను పొందుపరిచిన అనంతరం వాటికి కూడా ఈ సేవను అందించనున్నారు.

# ఏజెన్సీలో కుయుక్తులు

మొదటి పేజీ తరువాయి

గిరిజన చట్టాల ప్రకారం ఇది ఒకరకంగా దేశద్రోహనేరంతో సమానమే అయినా.., సగటు రైతు ప్రయోజనాలు ప్రధానమనే మానవతా కోణంలో మాత్రమే అందరూ కళ్ళు, నోళ్ల మూసుక్కూర్చుంటున్నారు. ప్రతీ కుటుంబం బతకాలనేదే ఇక్కడ ప్రధాన ఆకాంక్ష. ఇలాంటి పరిస్థితుల్లో పైన పేర్కొన్న గ్రామాల్లోని కొందరు ప్రబుద్దులు కావాలని ఈ 1/70 భూతాన్ని బయటకు తీస్తున్నారు. అన్నివిధాలుగా అండదండలున్న వీళ్ళు తమ భూముల్లో కొంత విస్తీర్ణం తగ్గిందనే మిషతో.., ఎదుటి రైతుల నోట్లో మన్నుకొట్టే కుట్రలు కుతంత్రాలు సాగిస్తున్నట్లు తెలుస్తున్నది. కొందరు బాధిత రైతులే ప్రభాతవార్తకు స్వయంగా ఈ విషయాన్ని వివరించారు. నిజానికి 12.02.1970 తరువాత ఏజెన్సీలో ఎట్టిపరిస్థితుల్లోనూ గిరిజనేతర రైతుల మధ్యన భూక్రయవిక్రయాలను అనుమతించకూడదు. హిందు వారసత్వ చట్టంలోని “క్లాజ్-1, క్లాజ్-2” క్యాటగిరిలు లేదా ఈరెండు క్లాసిఫికేషన్‌లు అందుబాటులో లేని ఏదేని అరుదైన సందర్భాల్లో “అగ్నెంట్-కగ్నెంట్” వర్గీకరణల వారసత్వాలను ” మాత్రమే అనుమతించి, ఏజెన్సీల్లో వారసత్వ హక్కుల భూబదలాయింపులు చేయవచ్చని 1/70 గిరిజన చట్ట నవరణలో చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. ఐతే అన్నిఅర్హతలున్న వారసుల నిర్దారణలో కూడా అనేక నిబంధనలు, ప్రొసీజర్లు ఉన్నాయి. అదో పెద్ద సబ్జెక్ట్. కాగా ఇదంతా ఎందుకు చెప్పాల్సి వస్తున్నదంటే.., ఈ అర్హతలేమీ లేకుండానే చట్టానికి నిలువునా నిప్పుపెట్టి.., 1990, 2000, 2010, 2020 దశకాల్లో ఏజెన్సీల్లో భూములను అడ్డగోలుగా కొనుగోలు చేసి.., పెద్దమనుష్యుల్లా చెలామణి అవుతున్న ఆ వ్యక్తులు ఈ తాజా వివాదాలకు కేంద్రబిందువవుతున్నారు. నిజానికి వీళ్ళే “గొంగట్లో అన్నం తింటూ వెంట్రుకలను ఏద్దేవా చేస్తున్నారు”. తమ వద్దే పెద్ద లొసుగుని పెట్టుకుని ఎదుటివాళ్ళ లోపాలను ఎత్తిచూపుతూ.., ఓఅదునుచూసుకుని “ మా మాటవినకుంటే 1/70 కి విరుద్దంగా మీరు భూములు కొన్నారని-అందువల్ల వళ్ళు దగ్గరపెట్టుకుని మా మాట వినాలంటూ” హుకుం జారీ చేస్తున్నట్లు ఆరోపణలు గుప్పుమంటున్నాయి. ఇదంతా ఎందుకంటే ఇందాకే చెప్పినట్లు.., ఈ పెద్దమనుషుల దొడ్లల్లో వాస్తవంగా వాళ్ళకుండాల్సిన విస్తీర్ణం కన్నా తక్కువ ఉన్నదట. అందుకని ఎదుటి వాళ్ళ అనుభవంలో ఉన్నదాంట్లో ఈ భూమి ఉండిపోయిందేమోననే అనుమానంతో.., ఇలాంటి బెదిరింపులకు పాల్పడుతున్నట్లు కొందరు బాధితులు ప్రభాతవార్త వద్ద వాపోయారు. నిజంగా ఈ శ్రీమంతులకు చెందిన భూమి ఎదుటివాళ్ళదాంట్లో పొరపాటునో, గ్రహపాటునో కలిసుంటే.., దాన్ని విడగొట్టుకోవడం వాళ్ళ హక్కు. ఇందులో మరో వాదనకు తావులేదు. అది న్యాయం కూడా. కానీ బెదిరింపు ధోరణుల వల్ల.., సమస్య పరిష్కారం కాకపోగా, మరింత జఠిలమవుతుంది. ఒక వ్యక్తి బెదిరిస్తే మరొకరు బెదిరే రోజులు కావు. ఎత్తుకు పైఎత్తు వేసి.., తమ జోలికి వచ్చిన వారిని ఎలా సాధించాలా అనే కోణంలో ముందుగానే అస్త్రాలు సిద్ధం చేసుకుని ఉంటారు. అందువల్ల ఏజెన్సీలోని ప్రతీ గిరిజనేతర రైతూ సంయమనం పాటించాల్సిందే. లేకపోతే అందరూ నష్టపోతారు. ఒకరి లోపాలు మరొకరు వీధిన పెడతారు. “ధరణి” పోర్టల్ వచ్చాక ప్రతీ రైతు ఖాతాకి సంబంధించి పారదర్శకత అందుబాటులోకి వచ్చింది. ఇంతకీ చెప్పొచ్చేదేమంటే “మామాట వినకుంటే ఎల్‌టిఆర్ కేసులు పెట్టిస్తామంటూ” హడలగొడుతున్నారట. అదే జరిగితే “సూదికోసం సోది చెప్పించుకున్న చందంలా అన్ని బండారాలు” బయటపడటం ఖాయం.



# ఎవరిది ఈ పాపం..?

మొదటి పేజీ తరువాయి

ముఖ్యంగా అధికారులు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల అలసత్వాన్ని ఆసరాగా తీసుకొని వారికి అనుభవం ఉందో లేదో తెలుసుకోకుండా పనులు పురమాయించటంతో వారి ప్రాణాలకే ముప్పు ఏర్పడుతుంది. ఒక పంపు ఆపరేటర్‌కు వాటర్‌ట్యాంక్ క్లీనింగ్‌లో అనుభవం లేకున్నా అతడికి తెలియని పనిని చేయమని చెప్పటంతో అతడు వారికి ఎదురుచెప్పలేని స్థితిలో తగిన జాగ్రత్తలు తీసుకోకుండా ప్రాణాలు పోగొట్టుకున్న ఉదంతం మరువక ముందే తాజాగా వాగులో కొట్టుకు పోయిన యువకుడిని వెతికి తెచ్చేందుకు నలుగురు డీఆర్‌ఎఫ్ సిబ్బందిని పంపారు. వాగులో యువకుడికోసం గాలించే క్రమంలో ఇద్దరు సిబ్బంది ప్రాణాలు కోల్పోయారు. గజ ఈతగాళ్లు అని పేరుపెట్టి వారిని పంపటం అందరికీ ఆశ్చర్యం కలిగించింది. వాస్తవంగా డీఆర్‌ఎఫ్ సిబ్బందిని నగరపాలక సంస్థ ద్వారా నియమించినా వారికి ఎటువంటి శిక్షణ ఇవ్వలేదు. నియామకం జరిగిన తర్వాత హైదరాబాదులో 15 రోజులు శిక్షణ మాత్రమే ఇచ్చారు. ఈ 15 రోజులు కూడా క్లాస్‌రూమ్‌ల్లో థియరీక్లాసులకే పరిమితం చేసి క్షేత్రస్థాయిలో వారికి శిక్షణ ఇవ్వకుండా శిక్షణ పూర్తయిందని, ఇక విధుల్లో చేరమని పంపారు. కాగా రెస్క్యూటీమ్, ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందాలు చేయవలసిన పనులు డీఆర్‌ఎఫ్ సిబ్బందిని చేయమని చెప్పటంతో రెండు ప్రాణాలు మృత్యువాతపడ్డాయి. అసలు డిఆర్‌ఎఫ్ సిబ్బంది చేయాల్సిన విధులను పరిశీలిస్తే వారు వర్షానికి ప్రధాన వీధులు జలమయం అయినప్పుడు, కాలువల్లో చెత్తను తొలగించి నీళ్ల ప్రవహించేలా చూడటం, ఎక్కడైనా చెట్లు విరిగిపడితే వాటిని తొలగించి రహదారులను ఉపయోగపడేలా చేయటం వంటి తదితర పనులు చేయాలి. అదేవిధంగా ఫుట్‌పాత్‌లపై ఆక్రమణలను తొలగించటం, అనుమతి లేకుండా ఉన్న ఫ్లెక్సీలను తొలగించి వాటిని వారికి కేటాయించిన వాహనంలో నగరపాలక సంస్థ కార్యాలయానికి చేర్చటం చేస్తుంటారు. ఒకసారి సాగర్ కాలువలో కొట్టుకు వచ్చిన మృతదేహాన్ని బయటకు తీశారు. అంతేకాని వరదల్లో చిక్కుకున్న వారిని రక్షించటం, గల్లంతయిన వారిని వెదకటం తదితర పనుల్లో డీఆర్‌ఎఫ్ సిబ్బందికి అనుభవం లేదు. అయినప్పటికీ ప్రమాదకరంగా సుడులు తిరుగుతున్న వాగు వద్దకు పంపి ఇద్దరి ప్రాణాలు తీసి వారి కుటుంబాల్లో తీరని వ్యధను మిగిల్చారు.

## ఒత్తిడికి గురవుతున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు

క్షేత్రస్థాయిలో పనిచేసే ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులపై అధికారులు పెడుతున్న ఒత్తిడితో వారు సతమతం అవుతున్నారు. ముఖ్యంగా వారిపై ఆజమాయిషీ చేసే అధికారి చెప్పింది చేయకపోతే ఉద్యోగులను తొలగిస్తామంటూ బెదిరింపులకు భయపడి ఆందోళన చెందుతున్నారు. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులపై అధికారుల ఆజమాయిషీ ఏరకంగా ఉంటుందంటే వారు ఉద్యోగికి అప్పగించిన పనిని అతనికి వచ్చినా రాకపోయినా అనుభవం ఉన్నా లేకపోయిన తమకు పట్టనట్లుగా చెప్పిన పని చేసి తీరాల్సిందేననే పట్టుదలతో వారిని ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ప్రస్తుత సంఘటనలో వెంకటేష్, ప్రదీప్‌లు సరిగా అనుభవం ఉన్న ఈతగాళ్లు కాదని తెలుస్తుంది. డిఆర్‌ఎఫ్ సిబ్బందిని ఒత్తిడి చేసి పంపటంతో రెండు నిండు ప్రాణాలు బలయ్యాయనే విమర్శలు వస్తున్నాయి. చెక్‌డ్యామ్‌లో గల్లంతయిన యువకుడిని గాలించేందుకు డీఆర్‌ఎఫ్ సిబ్బంది వద్ద రక్షణ కవచాలు సరిపోవు, అయినప్పటికీ గాలింపు చర్యలకు పంపటం అజమాయిషీ చేసే అధికారి అత్యుత్సాహానికి నిదర్శనంగా తెలుస్తుంది. ఒత్తిడి చేసి అనుభవం లేని వారికి ప్రమాదకరమైన బాధ్యతలను అప్పగించటం క్షేత్రస్థాయి ఔట్‌సోర్సింగ్ సిబ్బందిని ఆందోళనకు గురిచేస్తోంది.

# దేశాన్ని బానిసత్వంలోకి తీసుకెళుతున్న మోడీ

మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా వైరా, పినపాక గ్రామాల్లో జరిగిన సభల్లో ప్రజలు ఉద్దేశించి భట్టీవిక్రమార్క మాట్లాడారు. దేశానికి స్వాతంత్రం తీసుకొచ్చిన జాతిపిత మహాత్మాగాంధి, నెహ్రూ వారి కుటుంబ సభ్యులైన సోనియా, రాహుల్‌ను బిజెపి అవమానించడం స్వాతంత్రాన్ని అవమానించడమే అని పేర్కొనానరు. దేశ స్వాతంత్ర సంగ్రామంలో ఎలాంటి పాత్రలేని బిజెపి, టిఆర్‌ఎస్ దేశం కోసం పోరాడి స్వాతంత్రం తెచ్చినట్టుగా, అమృత్ ఉత్సవాల పేరిట ప్రచార ఆర్భాటం చేయడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన బిజెపి మతం పేరిట దేశాన్ని విభజన చేసి మత ఘర్షణలు సృష్టించి రాజకీయ లబ్ది పొందాలని చూస్తుందని విమర్శించారు. ఏడాదికి రెండు కోట్లు ఉద్యోగాలు ఇస్తానని చెప్పిన మోడీ 8 ఏళ్ళలో 16 కోట్ల ఉద్యోగాలకు గాను ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదని తెలిపారు. కాంగ్రెస్ ఏర్పాటు చేసిన ప్రభుత్వ రంగ సంస్థలను పెట్టుబడిదారులకు అమ్ముతూ ఉన్న ఉపాధిని దెబ్బతీస్తున్న మోడీ నిరుద్యోగుల వ్యతిరేకి అని దుయ్యబట్టారు. నల్లధనం తీసుకొచ్చి ప్రతిఒక్కరి ఖాతాలో 15లక్షలు వేస్తానని ప్రగల్భాలు పలికిన మోడీ ఇప్పటివరకు జమ చేయకుండా ప్రజలను మోసం చేశాడని ధ్వజమెత్తారు. బ్రిటీష్ లాఠీలకు తూటాలకు భయడపకుండా జైలు నిర్బంధాలను లెక్కచేయకుండా ప్రాణాలను పనంగా పెట్టి వీరోచితంగా పోరాడి కాంగ్రెస్ నాయకులు దేశానికి స్వాతంత్రం తీసుకొచ్చారని గుర్తు చేశారు. స్వదేశీ ఉద్యమం, విదేశీ వస్తు బహిష్కరణ, సహాయ నిరాకరణ, సంపూర్ణ స్వరాజ్యం, స్వదేశీ ఉద్యమం, ఇలా అనేక ఉద్యమాల్లో కాంగ్రెస్ నాయకులు పాల్గొని తమ ఆస్తులను, ప్రాణాలను దేశం కోసం త్యాగం చేసి స్వాతంత్రం తీసుకొస్తే మోడీ ప్రభుత్వం దేశ భవిష్యత్తులో బహుళ జాతి సంస్థల వద్ద తాకట్టుపెట్టి ప్రజలను బానిసత్వంలోకి తీసుకు వెళుతున్నాడని మండిపడ్డారు. కాంగ్రెస్ సృష్టించిన సంపదను అంబాని, ఆధానిలకు దారాదత్తం చేస్తూ మన దేశానికి, భవిష్యత్తును ప్రధాని మోడీ బహుళ జాతి సంస్థల వదనద తాకట్టుపెట్టి ప్రజలను బానిసత్వంలోకి తీసుకు వెళుతున్నాడని మండిపడ్డారు. కాంగ్రెస్ సృష్టించిన సంపదను అంబాని, ఆధానిలకు దారాదత్తం చేస్తూ మన దేశాన్ని, భవిష్యత్తును ప్రధాని మోడీ బహుళ జాతి సంస్థలకు తాకట్టు పెడుతున్నాడని నిప్పులు చెరిగారు. మోడీ చేస్తున్న అకృత్యాలను స్వాతంత్రం తీసుకొచ్చిన కాంగ్రెస్ పార్టీ చూస్తూ ఊరుకోదని, మీరు చూస్తూ ఊరుకుంటారా అని ప్రజలను ప్రశ్నించారు. స్వాతంత్ర సంగ్రామ స్పూర్తితో తెగించి పోరాటం చేద్దామన్నారు. ప్రశ్నిస్తే ఈడి, ఐటి, సిబిఐ, పోలీస్ కేసులతో భయభ్రాంతులకు గురిచేస్తూ ప్రజాస్వామ్యాన్ని ప్రమాదంలోకి నెట్టి వేసిన మోడీ పరిపాలన ఈ దేశానికి అవసరమా? దేశాన్ని కాపాడుకోవడం కోసం నవతరమా ఆలోచించాలని, యువతరం కదం తొక్కాలని పిలుపునిచ్చారు. యాత్రలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ పొట్ల నాగేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ వైరా నియోజకవర్గ నాయకులు రాందాస్‌నాయక్, బాలాజి నాయక్, జిల్లా నాయకులు దొబ్బల సౌజన్య, పచ్చకాయల వీరభద్రం, శేఖర్, సంతోష్ నాయుడు, సత్యం, వడ్డే నారాయణరావు, వైరా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శీలం వెంకటనర్సి రెడ్డి, వైరా పట్టణ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, జిల్లా నాయకులు యడ్లపల్లి వీరయ్యచౌదరి, పాదిలి హరినాధ్, బిసి సెల్ మండల అధ్యక్షులు చప్పిడి వెంకటేశ్వర్లు, జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షురాలు బత్తుల గీత, సిరిపురం ఎంపిటిసి మట్టూరి కృష్ణారావు, రోశయ్య, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పమ్మి అశోక్, పల్లపు కొండలు, బత్తుల శ్రీనివాసరావు, కొమరనేని కిరణ్, మహిళా నాయకులు గద్దె నీరజ, పుష్పావతి, యడ్లపల్లి వనజ, కల్పన తదితరులు పాల్గొన్నారు.





## 2వేల మందితో వైరాలో సీఎల్పీ నేత భట్టీ భారీ ర్యాలీ

75వ స్వాతంత్ర వజ్రోత్సవాల సందర్భంగా ఏఐసిసి ఇచ్చిన పిలుపు మేరకు సీఎల్పీ నేత భట్టీవిక్రమార్క ఆజాది కా గౌరవ్ యాత్రను నాల్గో రోజు శుక్రవారం వైరా నియోజకవర్గం కేంద్రానికి చేరుకున్న సందర్భంగా 2వేల మందితో వైరా కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు, రాందాస్‌నాయక్, బాలాజి నాయక్‌లు ఘనంగా స్వాగతం పలికారు. 100 మంది లంబాడి, మహిళలు, గిరిజన సాంప్రదాయ పద్దతిలో దుస్తులు ధరించి తలపైన మూడు బిందెలను ఎత్తుకొని బంజారా బేరి సంస్కృతి నృత్యం చేశారు. బోనాలు ఎత్తుకొని మహిళలు పాదయాత్రకు ఘనస్వాగతం పలికారు. వివిధ కళారూపాలు, కోలాటం మహిళల నృత్యాలు, పాదయాత్ర ముందు విశేషంగా ప్రజలను ఆకట్టుకున్నాయి. డిజే సౌండ్‌లు పెద్ద ఎత్తున కాల్చిన బాణసంచా శబ్దాలు పాదయాత్రలో హోరెత్తాయి. దారి పొడవున భట్టీవిక్రమార్క పైన బంతిపూల వర్షం కుమ్మరిస్తూ కార్యకర్తలు తమ అభిమానాన్ని చాటుకున్నారు. దాదాపుగా కిలోమీటర్ పొడవునా భారీ ర్యాలీ కొనసాగింది. రాఖీ పండుగ సందర్భంగా భట్టీవిక్రమార్కకి రాఖీ కట్టడానికి మహిళలు పెద్ద ఎత్తున పోటీపడ్డారు.

## రక్షాబంధన్ ఏడుకల్లో భట్టీవిక్రమార్క

అక్కతమ్ముళ్ళ, అన్నా చెల్లెళ్ళ అనుబంధానికి ప్రతీకైనా రాఖీ పండుగ సందర్భంగా వైరా నియోజకవర్గంలో పెద్ద ఎత్తున మహిళలు తరలివచ్చి తమ అభిమాన నాయకుడు సీఎల్పీ నేత భట్టీవిక్రమార్కకి రాఖీ కట్టారు. వైరాలో రాఖీ కట్టడానికి మహిళలు పెద్ద ఎత్తున పోటీపడి రాఖీ కట్టి తమ అభిమానాన్ని చాటుకున్నారు.

# ముగ్గురిని పొట్టన పెట్టుకున్న సుర్దేపల్లి వాగు

**-మూడు మృతదేహాలు లభ్యం**

**-మృతుల కుటుంబాలలో తీవ్ర విషాదం**

*నేలకొండపల్లి, ఆగస్టు 12 ప్రభాతవార్త:*

సుర్దేపల్లి గ్రామం వద్ద గల వాగు ముగ్గురిని పొట్టన పెట్టుకుంది. దీంతో ఆయా కుటుంబాలలో తీవ్ర విషాదం నెలకొంది. గురువారం ఒక మృతదేహం లభ్యం కాగా, శుక్రవారం మరొక ఇద్దరి మృతదేహాలు లభ్యమైనాయి. దీంతో మృతుల కుటుంబాలు కన్నీరుమున్నీరుగా విలపిస్తోన్నాయి. ఇందుకు సంభందించి గ్రామస్తులు, భాదిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలంలోని సుర్దేపల్లి గ్రామం వద్ద గల పాలేరు వాగులో గురువారం చేపల వేటకు వెళ్ళి గల్లంతైన చెన్నార ం గ్రామంకు చెందిన పగడాల రంజిత్ (23) అనే యువకుడిని వెతికేందుకు వచ్చిన డిఆర్ఎఫ్ సిబ ్బందిలో




ఇద్దరు గల్లంతు కాగా, అందులో ఒకరైన వెంకటేష్ మృతి చెందిన విషయం విధితమే. ఖమ్మం రూరల్ మండలం లోని ఎం.వెంకటాయపాలె ంకు చెందిన వెంకటేష్ మృతదేహం గురువారం రోజున లభించగా ఖమ్మం ప్రభుత్వ హస్పిటల్‌కు పోస్టుమార్టం నిమిత్తం పోలీసులు తరలించారు. మరొక ఇద్దరైన పగడాల రంజిత్, డిఆర్ఎఫ్‌కు చెందిన ప్రదీప్‌ల మృతదేహాలు శుక్రవారం నీటి పై తేలియాడుతూ లభ్యమైనాయి. మృతులు రంజిత్, ప్రదీప్ మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ హస్పిటల్‌కు పోలీసులు తరలించారు. ఇద్దరి మృతదేహాలను చూడటంతో ఆయా కుటుంబాలలో కన్నీటి రోదనలు మిన్నంటాయి. మృతుడు ప్రదీప్ కుటుంబ సభ్యులు మాత్రం సంఘటనా స్దలంలో కొంతసేపు ఆందోళన చేసారు. డిసాస్టర్ రెస్పాన్స్ ఫోర్సు (డిఆర్ఎఫ్)లో తమ కుమారుడు ప్రదీప్ కేవలం చెట్లు నరకడం, ప్లెక్సీలు తొలగించడం కార్పోరేషన్ పరిదిలో ఇతర పనులు చేయాల్సి ఉండగా అధికారులు బలవంతంగా వాగులోని నీళ్ళలోకి దింపడం వలననే మృతి చెందాడని మృతుడి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు ఆరోపించారు. తమకు న్యాయం జరిగేంత వరకు ఇక్కడి నుంచి కదిలేది లేదని వారు కొంత సేపు ఆంధోళన జరిపారు. సంఘటనా స్దలంలో పోలీసులు పర్యవేక్షణ జరిపారు.

## నేరాలు-దారుణాలు

### ట్రాక్టర్ బోల్తా.. డ్రైవర్ మృతి

*లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 12 - ప్రభాతవార్త:*



ప్రమాదశాత్తు ట్రాక్టర్ బోల్తా పడిన సంఘటనలో డ్రైవర్ కిరణ్ (32) మృతి చెందిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. వివరాలిలా ఉన్నాయి.. మండలంలోని దూదియాతండాకు చెందిన సర్పంచ్ హోంజీ పొలం పనులకు ట్రాక్టర్ మీద వెళ్తున్నప్పుడు ప్రమాదశాత్తు ట్రాక్టర్ అదుపుతప్పడంతో బోల్తాపడింది. డ్రైవర్ కిరణ్ అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇత్తరు పిల్లలు ఉన్నారు. ఈ సంఘటనపై లక్ష్మీదేవిపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

### పంచాయతీల్లో జాతీయ జెండాల పంపిణి

*ఇల్లందురూరలల్,,ప్రభాతవార్త:*

దేశానికి స్వాతంత్రం సిద్ధించి 75 పూర్తి చేసుకుంటున్న సందర్భంగ కేంద్ర ప్రభుత్వం దేశ పౌరులందరకి వారి ఇంటిపై జెండాను ఎగురువ చేసుకునే అవకాశం ఇచ్చిందన్నారు. ఈ మేరకు జాతీయ జెండాలను సైతం ప్రభుత్వమే ఉచితంగ పంపిణి చేసే కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ సందర్భంగ మంగళవారం మండలంలోని 29 పంచాయతీల పరిధిలో పంచాయతీ కార్యదర్శులు సర్పంచులు, స్ధానికి ప్రజాప్రతినిధులు, ఇతర శాఖలకు చెందిన సిబ్బంది, ప్రముఖల సహకారంతో ఇంటింటికి జాతీయ జెండాలను అందజేశారు. వీటిని అందజేస్తు జెండాను ఆవిష్కరించే విదానం, అ సమయంలో పాటించాల్సిన జాగ్రత్తలను వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 29 పంచాయతీలకు చెందిన కార్యదర్శులు, సర్పంచ్‌లు ప్రముఖులు పాల్గొన్నారు

### గురుకుల పాఠశాలలో వజ్రోత్సవ వేడుకలు



*అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 12 ప్రభాతవార్త:*

మండల కేంద్రం అశ్వారావుపేటలో బిసి గురుకుల పాఠశాలలో శుక్రవారం 75వ స్వతంత్ర్య భారత వజ్రోత్సవ వేడుకలను నిర్వహించారు. రాఖీ పౌర్ణమి పురష్కరించుకొని ప్రత్యేక కార్యక్రమాలు జరిపారు. ఈకార్యక్రమంలో ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి మాట్లాడుతూ కెసిఆర్ రాష్ట్రంలో నిరుపేదల చదువు కోసం మెరుగైన సదుపాయాలతో గురుకులంలో ఒక్కో విద్యార్థికి రూ.1.19లక్షలు ఖర్చు చేస్తున్నారని అన్నారు. ఆగస్టు 15వ తేదీ నుండి సుమారు 10లక్షల ఆసరా పింఛన్లు ఇచ్చేందుకు కార్యాచరణ రూపొందించారన్నారు. సంక్షేమ ఫలాలు ప్రజలకు చేరవేయడమే కెసిఆర్ లక్ష్యంగా పనిచేస్తూ నిరుపేదలకు అండగా నిలుస్తున్నారన్నారు. ఎస్ఐ చల్లా అరుణ, పలువురు టీచర్‌లు ఎంపిపికి రాఖీ కట్టారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ చల్లా ప్రసాద్, ఎంపిడిఓ విద్యాధర్‌రావు, మోహన్‌రెడ్డి, ఇఓ హరికృష్ణ, సత్యవరపు సంపూర్ణ, యుఎస్ ప్రకాషరావు, డేగల రాము, రాములు తదితరులు పాల్గొన్నారు.

### నేడు వజ్రోత్సవ వేడుక ర్యాలీ

*అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 12 ప్రభాతవార్త:*

75వ స్వతంత్ర్య భారత వజ్రోత్సవ వేడుకలలో భాగంగా శనివారం అశ్వారావుపేటలో జాతీయ పతాకంతో ర్యాలీ నిర్వహించనున్నారు. ఉదయం 9.30కి నిర్వహించే ఈ ర్యాలీలో అన్ని ప్రభుత్వ శాఖల ఉద్యోగులు, రేషన్ డీలర్స్, గ్యాస్ డీలర్స్, పెట్రోల్ బంక్ డీలర్స్, రైస్ మిల్లర్స్‌లతో పాటు ప్రజాప్రతినిధులు, పవన్ కల్యాణ్ సేవా సమితి, యువ భారత్, లయన్స్‌క్లబ్, వాసవీక్లబ్, ప్రైవేట్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో జరగనుంది. కాగా 375అడుగుల జాతీయ జెండాతో రింగ్‌రోడ్ నుండి ర్యాలీ ప్రారంభం అవుతుందని ప్రతీ ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## కామేపల్లిలో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు



*కామేపల్లి, ఆగస్టు 12 ప్రభాతవార్త:*

ప్రేమానురాగాలకు ప్రతీకగా నిలిచే రక్షాబంధన్ వేడుకలను శుక్రవారం కామేపల్లి మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. అక్కా చెల్లెళ్ళు అన్నాతమ్ముళ్లకు ప్రేమానురాగాలతో రాఖీలను కట్టి ఆత్మీయానురాగాలను పంచుకున్నారు. అపూర్వ అనుబంధాల వేడుకలను పురస్కరించుకుని రాఖీలను కట్టి ఆనందోత్సా హాన్ని పంచుకున్నారు. మనదేశ సాంప్రదాయం ప్రకారం ఇంటి ఆడపడుచు రాఖీలను కట్టే ప్రతిరూపంగా నిలిచారు. అంతటి శక్తిగల సోదరిచేత రాఖీని కట్టించుకుంటే అరిష్టాలు అన్ని తొలగి దేవతలందరి అనుగ్రహం కలిగి సర్వజగ రక్ష ఏర్పడుతుందని నమ్మకం. శ్రావణమాసంలో పౌర్ణమిరోజు వచ్చిన ఈ పండుగను సాంప్రదాయబద్దంగా, భక్తిశ్రద్దలతో నిర్వహించారు. ప్రధాన కార్యక్రమం మండల కేంద్రమైన కామేపల్లిలో జరిగింది. వేడుకల ప్రాధాన్యతను చాటుతూ ఆత్మీయానురాగాలను చాటుతూ ప్రతిఒక్కరికి రాఖీలను కట్టి



రక్షాబంధన్ గొప్పతనాన్ని చాటిచెప్పారు. తోబుట్టువుల మధ ్య ప్రేమానురాగాలకు అవదులు ఉండమని, నుదుట తిలకం దిద్ది సోదరునికి దేవతలంరు రక్షగా నిలవాలని కాంక్షిస్తూ రక్షా బంధన్ కట్టి నోరు తీపి చేశారు. ఇందుకు ప్రతీకగా సోదరుడు తన ప్రాణాలను త్యాగం చేసియినా సరే ఆమెకు జీవితాంతం అండగా నిలుస్తానని ప్రతినబూనారు. పసుపు కుంకుమలు, కానుకలతో ఆడపడు చులను సత్కరించారు. ఏది ఏమైనా రాఖీ పౌర్ణమి వేడుకలను మండల వ్యాప్తంగా వాడ వాడల్లో కన్నులపండువగా నిర్వహించారు. ప్రతి అక్కాచెల్లి ప్రతి అన్నా తమ్ముళ్ళకు రాఖీలను కట్టి ఆత్మీయానురాగాలను, రక్షసంబంధం గొప్పతనాన్ని చాటిచెప్పడం జరిగింది. ఈ వేడుకలలో జడ్‌పిటిసి బానోత్ వెంకటప్రవీణ్‌కుమార్ నాయక్, బిజెపి జిల్లా నాయకులు జాలె శ్రీనుయాదవ్ ఆయన సోదరి రేగుల సరోజని తదితరులు పాల్గొన్నారు.

## నేడు వైరాలో మహా ర్యాలీ

*వైరా,ఆగస్ట్12,ప్రభాతవార్త:*

స్వతంత్ర వజ్రోత్సవాల్లో భాగంగా నేడు ఉదయం 9గంటలకు వైరా రింగు రోడ్డు సెంటర్ నుండి శాంతినగర్ మీదుగా మరలా రింగు రోడ్డు వరకు మహా ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని వైరా మున్సిపాలిటీ కమీషనర్ వెంకటపతిరాజు పేర్కొన్నారు. కావున ఈ మహా ర్యాలీలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## అమరుల ప్రాణ త్యాగాల ఫలితమే స్వతంత్రం



*సత్తుపల్లి, ఆగస్టు 12, ప్రభాతవార్త:*

ఎందరో అమర వీరుల పోరాటం, ప్రాణ త్యాగాల ఫలితమే మనం స్వతంత్రంగా జీవిస్తున్నాం అని మోటార్ వెహికిల్ ఇన్స్‌పెక్టర్ (ఎంవీఐ) వెంకట పుల్లయ్య అన్నారు. భారతదేశానికి స్వతంత్రం సిద్ధించి 75 సంవత్సరాలు అయిన సందర్భంగా భారత ప్రభుత్వం ఈనెల 8వ తేదీ ఉంచి 22వ తేదీ వరకు నిర్వహించ తలపెట్టిన వజ్రోత్సవ వేడుకలలో భాగంగా శుక్రవారం సత్తుపల్లి పట్టణంలోని విశ్వశాంతి పాఠశాలలో వజ్రోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ఎంవీఐ వెంకట పుల్లయ్య మాట్లాడుతూ వజ్రోత్సవ వేడుకలు నేటి తరానికి స్ఫూర్తి దాయకమని నిజంగా ఇది గొప్ప పండుగ వాతావరణం అని ఇంత కంటే గొప్ప పండుగ మరొకటి లేదని స్వాంతంత్ర సమరయోధులను స్మృతిస్తూ వారి సేవవలను కొనియాడారు. వజ్రోత్సవ వేడుకల సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులకు నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ప్రసంశా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో విశ్వశాంతి విద్యాలయం యాజమాన్యం పసుపులేటి నాగేశ్వరరావు, ఎన్ వి. సత్యనారాయణ, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ గీతాలాపనలో ప్రతి ఒక్కరు పాల్గొనాలి

*కామేపల్లి, ఆగస్టు 12 ప్రభాతవార్త:*

మండల వ్యాప్తంగా ఈనెల 16న ఉదయం 11.30 గంటలకు స్వతంత్ర భారత వజ్రోత్సవాలలో భాగంగా సామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమంను నిర్వహిస్తున్నట్లు ఎస్సై అన్నం కిరణ్‌కుమార్ శుక్రవారం తెలిపారు. 24 గ్రామ పంచాయతీలలో ప్రధాన సెంటర్‌లలో, కూడలిలలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జాతీయ గీతాలాపన కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొని స్వతంత్ర భారత వజ్రోత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ మేరకు పోలీసు శాఖ ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమం ముమ్మరంగా నిర్వహిస్తు ప్రజలను చైతన్య పరుస్తున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ దేశభక్తి తద్వారా చాటిచెప్పడం జరుగుతుందన్నారు.




# పోలీసుల ఆధ్వర్యంలో మోటార్ సైకిల్ ర్యాలీ

*భద్రాచలం, ఆగస్టు 12 - ప్రభాతవార్త:*

75వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా సీఆర్‌పీఎఫ్ క్యాంపు వద్ద బైక్ ర్యాలీని భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య, ఏఎస్పీ రోహిత్‌రాజులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం పట్టణ, ట్రాఫిక్, పోలీస్, సీఆర్‌పీఎఫ్, టీఎస్ఎస్‌పీ, ఎస్‌పీఎఫ్, ఎన్‌డీఆర్‌ఎఫ్, ఫైర్, ఫారెస్ట్, ఎక్సైజ్, రెవెన్యూ, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బుడగం శ్రీనివాస్, బోగాల శ్రీనివాస్‌రెడ్డి, సరేళ్ల రేష్, బలుసు సతీష్, చింతిరేల సుధీర్, వెంకటేష్, రాము తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ దీపాలతో ఐటీడీఏ కార్యాలయం ముస్తాబు

*భద్రాచలం టౌన్, ఆగస్టు 12 - ప్రభాతవార్త:*




75వ స్వాతంత్ర వజ్రోత్సవ దినోత్సవ వేడుకల్లో భాగంగా భద్రాచలంలోని ఐటీడీఏ కార్యాలయాన్ని అన్ని రకాల రంగులతో సర్వాంగసుందరంగా తీర్చిదిద్దడం జరిగిందని ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవీడ్‌రాజ్ తెలిపారు. ఐటీడీఏ పీవో ప్రత్యేక శ్రద్ధ, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ ఆధ్వర్యంలో ఐటీడీఏ కార్యాలయంలో వివిధ విభాగాలు, వరండాలు కార్యాలయం చుట్టూ పెయింటింగ్‌తో పాటు కార్యాలయాన్ని విద్యుత్ దీపాల అలంకరణలతో ముస్తాబు చేయడం జరిగిందని చెప్పారు.

## ఘనంగా జాతీయ సమైక్యత రక్షాబంధన్

*కొత్తగూడెం టౌన్, ఆగస్టు 12 - ప్రభాతవార్త:*



కొత్తగూడెం మున్సిపల్ కార్యాలయంలో రాఖీ పండుగ సంబురాలు ఘనంగా జరిగాయి. మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి ఆధ్వర్యంలో తన ఛాంబర్‌లో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ నవీన్‌కుమార్‌కు రాఖీ కట్టి ఆశీర్వచనం తీసుకున్నారు. అనంతరం కౌన్సిలర్లు, మీడియా మిత్రులు, టీఆర్‌ఎస్ నాయకులకు రాఖీలు కట్టి స్వీట్లు తినిపించారు. ఈ కార్యక్రమంలో టీపీవో ప్రభాకర్, ఆర్ఐ ప్రసాద్, మేనేజర్ సత్యనారాయణ, ఏవ రాము, కౌన్సిలర్లు ధర్మరాజు, పరమేష్‌యాదవ్, రుక్మాంగదర్ బండారి, తంగేళ్ల లక్ష్మణ్‌చారీ, శ్రీనివాస్, విజయ్, మాచర్ల శ్రీను, ప్రసాద్ బాలు, లక్ష్మణ్, టీఆర్‌ఎస్ నాయకులు యాకూబ్, కొండ స్వామి, మాదా శ్రీరాములు, దుర్గ, పూర్ణ, కనుకుంట్ల శ్రీను, వాసు, తరంగాల రత్నకుమార్, జంపన్న, రమేష్‌లు పాల్గొన్నారు.

## ర్యాలీలో అందరూ పాల్గొనాలి

*కొత్తగూడెం, ఆగస్టు 12 - ప్రభాతవార్త:*

స్వతంత్ర భారత వజ్రోత్సవ ద్విసప్తాహంలో భాగంగా శనివారం జరిగే ర్యాలీలో అందరూ పాల్గొనాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ అన్నారు. ఉదయం 11.30 గంటలకు కొత్తగూడెం రైల్వే స్టేషన్ నుంచి ప్రకాశం స్టేడియం వరకు ర్యాలీ ఉంటుందని, అన్ని వర్గాల ప్రజలు పాల్గని విజయవంతం చేయాలని కోరారు.

## నేడు జరిగే జిల్లావ్యాప్త ర్యాలీలో అందరూ పాల్గొనాలి

*కొత్తగూడెం క్రైం, ఆగస్టు 12 - ప్రభాతవార్త:*

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వతంత్ర భారత వజ్రోత్సవ వేడుకల కొనసాగింపు ప్రక్రియలోభాగంగా ఈ నెల 13వ తేదీన ఉదయం 11 గంటలకు జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో నిర్దేశించిన మార్గాల్లో జరగబోయే ర్యాలీలో జిల్లా ప్రజలు, విద్యార్థులు, ప్రజాసంఘాలు, ప్రభుత్వేతర సంస్థలు అన్ని వర్గాల పౌరులు స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని ఎస్పీ వినీత్ పిలుపునిచ్చారు. ఈ నెల 16న రాష్ట్రవ్యాప్తంగా నిర్దేశించిన సామూహిక జాతీయ గీతాలాపనలో కూడా ప్రతీ ఒక్కరూ పాల్గొని దేశభక్తిని చాటుకోవాలని కోరారు.

## విద్యా పరిరక్షణకు విద్యార్థిలోకం పోరాడాలి

*భద్రాచలం, ఆగస్టు 12 - ప్రభాతవార్త:*



ప్రభుత్వ విద్య పరిరక్షణకై విద్యార్థిలోకం పోరాడాలని ఏఐఎస్ఎఫ్ మాజీ నాయకుడు పడిసిరి శ్రీనివాస్ అన్నారు. స్థానిక జూనియర్ కాలేజీ సెంటర్‌లో ఏఐఎస్ఎఫ్ పతాకాన్ని ఆవిష్కరించారు. దేశంలో, కేంద్రంలో, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యను పేద విద్యార్థులకు అందని ద్రాక్షలా మారుస్తున్నారని, ప్రరభుత్వ విద్య పరిరక్షణ కోసం విద్యార్థి లోకం ఉద్యమించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆకోజు సునీల్‌కుమార్, బల్లా సాయికుమార్, ఇందారపు లక్ష్మణ్, మనస్సే, గారపాటి నాగేశ్వరరావు, మారెడ్డి గణేష్, ఇంద్రకీలాద్రి, భాను ప్రకాష్, తిరుమలరావు, గుంజా గోపి, తిరుపతిరావు, ఉదయ్‌కుమార్, వీరేష్, నాగరాజులు పాల్గొన్నారు.

## ప్రజాసంక్షేమంతో ముందుకు సాగండి : వీవైఎస్ఎస్

*భద్రాచలం, ఆగస్టు 12 - ప్రభాతవార్త:*



రక్షణ సేవ ఫౌండేషన్ విద్యార్థి యువజన సంకల్ప సమితి మానవ హక్కుల పరిరక్షణ సంస్థ కార్యాలయం మొదటి వార్షికోత్సవాన్ని నిర్వహించారు. గుమ్మడి రాజు ఆధ్వర్యంలో స్థానిక కార్యాలయంలో సంబురాలు జరిగాయి. వీవైఎస్ నాయకుడు సురేష్ నాయుడు పాల్గొని మాట్లాడుతూ... కార్యాలంయ ఏర్పాటు చేసిన అనతికాలంలోనే ప్రజలు పెద్దలు, ప్రముఖల సంపన్నులతో ముందుకు సాగుతూ నిరంతరం ప్రజలకు విద్యార్థులకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలపై స్పందిస్తున్నారన్నారు. ఇదే స్ఫూర్తితో మరెన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో రమణ, ప్రవీణ్, రాము, సాయి, నవీన్, సాయిభూషణ్, ధర్మ, రవి, రమేష్‌లు పాల్గొన్నారు.

## గోదావరి వరదల్లో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

*భద్రాచలం, ఆగస్టు 12 - ప్రభాతవార్త:*

గోదావరి వరదల్లో నష్టపోయిన రైతులను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు, నియోజకవర్గ కన్వీనర్ మచ్చా వెంకటేశ్వర్లు అన్నారు. ఈ నెల 13, 14 తేదీల్లో జరిగే నిరాహార దీక్షలు జయప్రదం చేయాలని కోరారు. ఈ సందర్భంగా శాంతినగర్ కొత్త కాలనీలో సుమారు వంద కుటుంబాలకు బండారు చంద్రారావు ట్రస్టు తరపున బియ్యం, నిత్యావసరాలతో కూడిన కిట్లను అందించారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు కన్వీనర్ బండారు శరత్‌బాబు, కొడాలి నరసింహారావు, చంటి, గడ్డం స్వామి వైవీ రామారావు, సంతోష్‌కుమార్, లక్ష్మీకాంత్, నాగరాజు, సతీష్‌కుమార్, శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.



## జిల్లా ఎస్పీకి రాఖీలు కట్టిన యువతులు

*కొత్తగూడెం క్రైం, ఆగస్టు 12 - ప్రభాతవార్త:*

జిల్లా ఎస్పీ వినత్‌కు పట్టణంలోని యువతులు రాఖీలు కట్టారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా ఎస్పీ కార్యాలయంలో ఆయనను కలుసుకొని రాఖీలు కట్టి ఆయన వద్ద ఆశీర్వచనం తీసుకున్నారు.



## బీజేపీ యువమోర్చా ఆధ్వర్యంలో ర్యాలీ

*భద్రాచలం, ఆగస్టు 12 - ప్రభాతవార్త:*



భారతీయ జనతాపార్టీ యువమోర్చా ఆధ్వర్యంలో పట్టణంలో జాతీయ జెండాలతో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కుమార్ పిలుపు మేరకు ఆజాదికా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా పట్టణంలో యువ మోర్చా ఆధ్వర్యంలో జాతీయ జెండాలతో ఈ ర్యాలీ జరిగింది. ఈ కార్యక్రమంలో ములిసెట్టి రాంమోహన్‌రావు, నిడదవోలు నాగబాబు, కుంజా ధర్మ, అన్నం హరీష్, సాయి, లక్ష్మణ్, మణికంఠ, అర్జున్, సురేష్, సాయి, రత్నాకర్, జగదీష్, పవన్, ముత్యాల నిఖిల్, సుమంత్, బీజేపీ నాయకులు చెలబోయిన వెంకన్న, ముత్యాల శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు, అల్లాడి వెంకట సుబ్బారావు, శ్రీహరి, సూరత్ సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ చిత్రపటానికి రాఖీలు

*జూలూరుపాడు, ఆగస్టు 12 - ప్రభాతవార్త:*



రక్షాబంధన్ పండుగను పురస్కరించుకొని శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములు నాయక్ ఆదేశాలతో ఎంపీపీ లావుడ్యా సోనీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరన చిత్రపటానికి రాఖీలు కట్టారు. ఈ సందర్భంగా పలువురు ముఖ్య నాయకులకు రాఖీలు కట్టారు. మహిళా ప్రజా ప్రతిని ధులు, రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. లేళ్ల వెంకట్‌రెడ్డి, ఎల్లంకి సత్యనారాయణ, చౌడం నరసింహారావు, యదళ్లపల్లి వీరభద్రం, కళాశ్రీ, సతీష్‌కుమార్, రామిశెట్టి రాంబాబు, రామకృష్ణ పాల్గొన్నారు.

# పొంగులేటి ఆహ్వానాన్ని పాత్రికేయులకు అందజేత

**అశ్వాపురం,ఆగష్టు12,ప్రభాతవార్త.**

పినపాక మాజీ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు,ఉమ్మడి ఖమ్మం జిల్లా డీసీసీబీ డైరెక్టర్ తుళ్ళూరి బ్రహ్మయ్య పిలుపు మేరకు ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి కూతురు స్వప్నిరెడ్డి-అర్జున్‌రెడ్డిల వివాహానంతర వేడుకకు హాజరు కావాలని కోరుతూ శుక్రవారం మండల పాత్రికేయులకు ఎంపీపీ ముత్తినేని సుజాత,జెడ్పీటీసీ సూదిరెడ్డి సులక్షణ చేతులమీదుగా ఆహ్వానపత్రికలను,గోడగడియారాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో మొండికుంట ఎంపీటీసీ కమటం నరేష్,మండల పరిషత్ కో ఆప్షన్‌సభ్యులు ఎస్‌కే ఖదీర్,టీఆర్ఎస్ పార్టీమండల నాయకులు సూదిరెడ్డి గోపాలకృష్ణారెడ్డి,ఒరుగంటి రమేష్, ముత్తినేని వాసు, తెల్లం వీరభద్రం,వేములపల్లి రమేష్,నర్సింహారావు



మండల ప్రింట్ మీడియా పాత్రికేయులు కె వెంకటేశ్వర్లు,టి సురేందర్‌రెడ్డి,కె వెంకన్న,కె శ్రీనివాసరెడ్డి,సందీప్,టి సత్యనారాయణ పాల్గొన్నారు.

## ఆర్లగూడెం ఆశ్రమ పాఠశాలలో ఆటల పోటీలు



**దుమ్ముగూడెం ప్రభాతవార్త :**

మండలంలోని క్రీడాకారులకు వివిధ రకాల ఆటల పోటీలను ఈనెల 13,14 తేదీలలో ఆర్లగూడెం గిరిజన ఆశ్రమ పాఠశాల యందు నిర్వహిస్తున్నట్లు దుమ్ముగూడెం ఎంపీడీవో చంద్రమౌళి తెలిపారు. 18 సంవత్సరాల నుండి 35 సంవత్సరాల లోపు గల ఆసక్తి గల క్రీడాకారులు ఆర్లగూడెం ఆశ్రమ పాఠశాలకు శనివారం ఉదయం 9 గంటల కల్లా హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు. రెండు రోజుల పాటు ఆటల పోటీలు నిర్వహించుటకు వివిధ ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న పీఈటిలు పీడీలతో శుక్రవారం ఆయన సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు ఈ ఆటల పోటీలు నిర్వహిస్తున్నాయని ఇందులో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఎంపిక చేసి డివిజనల్ స్థాయి ఆటల పోటీలకు పంపుతామని అక్కడ ప్రతిభ కనబరిచిన వారు జిల్లా స్థాయిలో పాల్గొంటారని ఆయన తెలిపారు. ఉత్తమమైన ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు ప్రభుత్వంచే ప్రశంసా పత్రాలు ఉన్నత అధికారుల చేతుల మీదుగా అందుకోనున్నట్లు తెలిపారు.

## -దుమ్ముగూడెం వద్ద తగ్గు ముఖం పట్టిన గోదావరి

**దుమ్ముగూడెం ప్రభాతవార్త :**

ఎగువున కురుస్తున్న భారీ వర్షాలకు గత రెండు రోజులుగా గోదావరి నదిలో నీటిమట్టం క్రమేపి పెరుగుతూ వచ్చింది. శుక్రవారం ఉదయం దుమ్మగూడెం హెడ్ లాక్స్ వద్ద గోదావరి నీటిమట్టం క్రమేపి తగ్గుతూ 25 అడుగులకు చేరింది. గత నెలలో గోదావరి వరదలు చవిచూసిన నది పరివాహక ప్రాంత ప్రజలు మరొకసారి గోదావరి ప్రవాహం పెరగడంతో ఆందోళన చెందారు. భద్రాచలం చర్ల ప్రధాన రహదారిపైకి గోదావరి వరద నీరు చేరడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఒక అడుగు మేర గోదావరి నీటిమట్టం తగ్గినా ఇంకా ప్రధాన రహదారిపై వరద నీరు ఉండడంతో వాహనదారులు పలు ఇబ్బందులు పడుతున్నారు. భద్రాచలంకు వెళ్లే వాహనదారులు ప్రయాణికులు చెరుపల్లి మీదుగా ఎటపాక చేరుకొని చుట్టూ తిరిగి భద్రాచలం వెళ్లున్నారు. మండల పరధిలోని గోదావరి నది పక్కనే ఉన్న సున్నం బట్టి గ్రామానికి చెందిన ప్రజలను అధికారులు ఖాళీ చేయించి పునరావాస కేంద్రమైన మంగువాయి బాడవ గ్రామానికి తరలించారు. గోదావరి నది ప్రవాహం తగ్గుముఖం పట్టడంతో పరివాహక గ్రామాలకు చెందిన ప్రజలు ఊపిరి పీల్చుకుంటున్నారు.

## ఆనందోత్సాహాల నడుమ రాఖీ వేడుకలు

**దుమ్ముగూడెం ప్రభాతవార్త :**



రాఖీ పౌర్ణమి సందర్భంగా మండలంలోని అనేక గ్రామాల్లో రాఖీ పండుగను ఆనందోత్సవాల నడుమ శుక్రవారం నిర్వహించు కున్నరు. అన్నదమ్ములకు అక్క చెల్లెలు రాఖీలు కట్టి అన్నదమ్ముల ఆశీర్వాదాలు తీసుకున్నారు. మహిళలు పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి తమ అన్న దమ్ములు క్షేమంగా ఉండాలని పూజలు నిర్వహించారు. అన్నదమ్ములు తమ జీవితాలకు రక్షణగా నిలిచేందుకు ఈ రాఖీ పండుగ ప్రత్యేకత అని పలువురు అన్నదమ్ముల ఆశీర్వాదాలు తీసుకున్నారు. రాఖీ పర్వదినాన్ని తమ కుటుంబ సభ్యులతో ఉత్సాహంగా గడిపారు.

## వరద బాధిత మహిళలకు చీరల పంపిణి



**బూర్గంపహాడ్ ప్రభాతవార్త :**

ఏఐసీసీ, టిపిసిసి, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు సునీత రావు పిలుపు మేరకు దేశానికి స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు అయిన సందర్భంగా వజ్రత్సోవ వేడుకగా 75 కి.మీ పాదయాత్ర చేస్తూ పినపాక నియోజకవర్గం, బూర్గంపహాడ్ మండలంలో బి బ్లాక్ అధ్యక్షురాలు బర్ల నాగమణి అధ్యక్షతన, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న జాతీయ జెండా ఊపి జెండా చేత పట్టుకొని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు తెలియజేస్తూ అజాది గౌరవ్ పాదయాత్ర చేపట్టి గోదావరి వరదకు పూర్తి నిరాశ్రాయులు అయిన ఎస్.సి కాలనీ మహిళాలకు చీరలు పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బి.బ్లాక్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేసుపాక సావిత్రి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మైపా మణి, బర్ల సంధ్య, ✓ మహిళలు పాల్గొన్నారు.

## ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు



**బూర్గంపహాడ్ ప్రభాతవార్త :**

రాకీ పౌర్ణమి పురస్కరించుకొని పలువురు మండల అధికారులకు, పులవురు టిఆర్ఎస్ పార్టీ నాయకులకు, ప్రింట్ అండ్ ఎలక్ట్రికల్ మీడియా మిత్రులకు రాఖీ కట్టిన బూర్గంపహాడ్ మండల జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలంలో తాహసీల్దార్ భగవాన్ రెడ్డి, ఎంపీడీఓ వివేక్ రామ్, ఎస్ఐ దారం సురేష్, వారి కార్యాలయం నందు అన్న చెల్లెలు, అక్క తమ్ముళ్లు పవిత్ర బంధానికి



పత్రిక అయినటువంటి రాఖి పర్వదినం సందర్భంగా మండల అధికారులకు, పలువురు టిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులకు, స్థానిక యువతకు, ప్రింట్ అండ్ ఎలక్ట్రికల్ మీడియా మిత్రులకు రాఖీ కట్టి శుభా కాంక్షలు తెలయజేసిన బూర్గంపహాడ్ మండల జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, స్థానిక యువత, పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## జాతీయ జెండాల ర్యాలీని విజయవంతం చేయండి

**కామేపల్లి, ఆగస్టు 12 ప్రభాతవార్త:**

75వ,స్వతంత్ర భారత వజ్రోత్సవాలలో భాగంగా కామేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణం నుండి శనివారం ఉదయం 9.30 గంటలకు జాతీయ జెండాలు,ప్లకార్డులతోనిర్వస్తున్న భారీ ర్యాలీలో ప్రజలు,ప్రజాప్రతినిధులు, అధికారులు,ఉద్యోగులు, యువజనులు, రాజకీయపక్షాల శ్రేణులు,మహిళలు, స్వచ్ఛంద శ్రేణులు, విద్యార్ధులు, ఉపాధ్యాయులు,అధ్యాపకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సర్పంచ్ అజ్మీరా రామదాసునాయక్,పంచాయతీ కార్యదర్శి పెంద్ర అనిల్‌కుమార్,ఉ పసర్పంచ్ అజ్మీరా అర్జున్,వైఎస్ ఎంపిపి అజ్మీరా విజయలక్ష్మీరాజు నాయక్,పంచాయతీ కో ఆప్షన్ మెంబర్ అంతోటి అచ్చయ్య శుక్రవారం తెలిపారు.గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ర్యాలీలో ఎంపిడివో షేక్ సిలార్ సాహెబ్,ఎంపివో జివిఎస్,తాహశీల్దార్ జి.కృష్ణ,ఎస్సై అన్నం కిరణ్‌కుమార్ తదితర అధికారులు పాల్గొంటారని తెలిపారు.ఈ మేరకు ర్యాలీ విజయవంతం కోరుతూ ప్రచారం కూడా నిర్వహించడం జరిగిందన్నారు.

## ఆంబోతుకు గ్రామస్తుల పూజలు



**కామేపల్లి, ఆగస్టు 12 ప్రభాతవార్త:**

కామేపల్లి మండలం గరిడేపల్లి గ్రామస్తులు ఆంబోతుకు శుక్రవారం పూజలు నిర్వహించారు.మూడు విజయ బాలు ఆధ్వర్యంలో గ్రామానికి ఆంబోతును విరాళంగా ఇవ్వడంతో సాంప్రదాయ బద్దంగా పూజలు నిర్వహించారు.గ్రామంలో కోలాహలంగా ఊరేగింపు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ భట్టు నాను,గోపి,లక్ష్మణ్,బి.రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ బియ్యంపై లబ్దిదారులకు అవగాహన ర్యాలీ



**మణుగూరు రూరల్,ఆగస్టు 12 ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పేద ప్రజల సౌకర్యార్ధం రేషన్ బియ్యం పథకాన్ని ప్రవేశ పెట్టింది. గ్రామాల్లో కొంతమంది లబ్ధిదారులు రేషన్ బియ్యాన్ని ఇళ్లలో వాడుకోకుండా అమ్ముతున్నారనే సమాచారంతో మణుగూరు రేషన్ డీలర్స్ అసోసియేషన్, సివిల్ సప్లై డిటీ.శ్రీనివాసులు ఆధ్వర్యంలో శుక్రవారం మణుగూరు చేపల మార్కెట్ నుండి పూలమార్కెట్ వరకు ఇంటింటికి తిరుగుతూ లబ్ధిదారులకు రేషన్ బియ్యంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీలో గనిబోయిన శ్రీను,కొమరం ఈశ్వరమ్మ, స్వరూపారాణి, రమాదేవి,సరోజీని అనంతరాములు,ప్రవీణ్‌తదతరులు పాల్గొన్నారు.




# జిల్లాను హెల్త్ ఎమర్జెన్సీగా ప్రకటించాలి

**- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్**

*కొత్తగూడెం, ఆగస్టు 12 - ప్రభాతవార్త:*

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను హెల్త్ ఎమర్జెన్సీగా ప్రకటించాలని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... జిల్లా వ్యాప్తంగా డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, వైరల్ జ్వరాలతో ప్రజలు అవస్థలు పడుతున్నారని అన్నారు. జ్వరాలు ప్రబలుతున్నా పంచాయతీలతో పాటు పట్టణాల్లో పారిశుధ్యం మెరుగుకు చర్యలు తీసుకోవడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. గ్రామాల్లో ప్రజలను విషజ్వరాలు పీడిస్తున్నాయని, అయినా అధికారుల్లో చలనం లేదని ఆరోపించారు. ఈ సమావేశంలో సాయి, నాగుల రవికుమార్, తలగంపల రవి, వంగా రవిశంకర్, తుమ్మ వంశీలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్

## మండల కేంద్రంలో జెండాలు పంపిణీ

*జూలూరుపాడు, ఆగస్టు 12 - ప్రభాతవార్త:*


జెండాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

స్వంతంత్ర భారత వజ్రోత్సవ వేడుకల సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలో ఆటోస్టాండ్ వద్ద ఆటో డ్రైవర్లకు బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చిలుకూరి రమేష్, మాదినేని సతీష్‌లు జాతీయ జెండాలను పంపిణీ చేశారు. భారత మాతాకు జై... వందేమాతరం అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కాళ్లూరి గిరిశంకర్‌రావు, మోదుగు మణికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ముస్లీం మైనార్టీల ఆధ్వర్యంలో ర్యాలీ

*కొత్తగూడెం, ఆగస్టు 12 - ప్రభాతవార్త:*



నినాదాలు చేస్తున్న ముస్లీం మైనార్టీ నాయకులు

75వ భారత స్వాతంత్ర వజ్రోత్సవ సందర్భంగా కొత్తగూడెం ముస్లీం మైనార్టీ సోదరుల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు పాల్గొని ఈ ర్యాలీని ప్రారంభించారు. కొత్తగూడెం సూపర్‌బజార్ సెంటర్‌లో ఈ ర్యాలీ జరిగింది. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, ఏజేఎస్ కమిటీ అధ్యక్షుడు, టీఆర్ఎస్ నాయకులు ఎంఏ రజాక్, యూసుఫ్, మసూద్, యాకూబ్, జానీ, బాసిత్ భాయ్, ఆబిద్, హుస్సేన్, గౌస్, మజీద్, రెహమాన్, సాధిక్‌పాషా, నయీం ఖురేషి, సయ్యద్, అన్వర్, ఇస్మాయిల్, యాకూబ్ కాదిర్, ఖాళీ, ఖాజా, యాకూబ్ ఖాద్రీ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యాలయంలో రక్షాబంధన్

*చుంచుపల్లి, ఆగస్టు 12 - ప్రభాతవార్త:*



మండలంలోని గౌతంపూర్ పంచాయతీ కార్యాలయంలో రక్షాబంధన్ వేడుకలను శుక్రవారం నిర్వహజంచారు. సర్పంచ్ పొడియం సుజాత ఆధ్వర్యంలో 75వ భారత వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా వార్డు సభ్యులు, కో ఆప్షన్ మెంబర్లు, పంచాయతీ పెద్దలకు రాఖీలు కట్టాలరు. ఈ కార్యక్రమంలో ఆశాలు, ఏఎన్ఎంలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



## ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

*చంద్రుగొండ, ఆగస్టు 12 - ప్రభాతవార్త:*



మండలంలోని అన్ని గ్రామాల్లో రక్షాబంధన్ వేడుకలు ఘనంగా జరుపుకుంటున్నారు. మండలంలో పలు గ్రామాల్లో దాదాపు రెండు సంవత్సరాలు కరోనాతో సతమతమైన ప్రజలు ఈ ఏడాది పూర్తిస్థాయిలో రాఖీ పండుగ వేడుకలు జరుపుకుంటున్నారు. శుక్రవారం ప్రతీ ఇంట్లో అన్నలకు తమ్ముళ్లకు వారి వారి అక్కలు చెల్లెల్లు రాఖీలు కడుతూ వారి ఆశీస్సులు పొందుతూ వేడుకలు జరుపుకుంటున్నారు. మరోపక్క రాష్ట్రం ప్రభుత్వం నిర్వహిస్తున్న వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా అధికారులు చేపడుతున్న కార్యక్రమాల్లో ప్రతీ ఇంట్లో జెండా అందజేయడంతో పాటు ప్రధాన కూడళ్లలో విద్యుతన దీపాలు, పలు సెంటర్లలో ఏర్పాటు చేయడం, ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలకు విద్యుత్ దీపాలతో అలంకరించడంతో ఎక్కడ చూసినా పండుగ వాతావరణం కనిపిస్తుంది. రక్షాబంధన్ సందర్భంగా వయసుతో సంబంధం లేకుండా చిన్నారులు సైతం తమ తమ్ముళ్లకు రాఖీలు కట్టారు.

## దివ్యోత్సవం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

*కొత్తగూడెం టౌన్, ఆగస్టు 12 - ప్రభాతవార్త:*



మాట్లాడుతున్న గుండపనేని సతీష్

ప్రముఖ ఇంజనీర్ సత్యనారాయణరెడ్డి జయంతి సందర్భంగా ఈ నెల 14వ తేదీన కొత్తగూడెం క్లబ్‌లో జరిగే దివ్యోత్సవం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టీవీపీఎస్ అధ్యక్షుడు గుండపనేని సతీష్ అన్నారు. శుక్రవారం ఆ సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... దివ్యాంగులందరూ అన్ని రంగాల్లో అందరితో సమానంగా తమ ప్రతిభను కనపర్చాలని అన్నారు. వివిధ రంగాల్లో ఉన్నత స్థితిలో ఉన్న దివ్యాంగులను మిగతా వారికి చూపించడం ద్వారా దివ్యాంగుల్లో ఆత్మస్థైర్యాన్ని నింపుతూ నేటి యువతలో స్ఫూర్తి నింపాలని ముఖ్య ఉద్దేశంతో గత ఐదు సంవత్సరాలుగా ఈ వేడుకలు జరుపుకుంటున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు కాటి నాగేశ్వరరావు, రాజయ్య, రమేష్, ఖాసీం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాఖీపౌర్ణమి

*కొత్తగూడెం టౌన్, ఆగస్టు 12 - ప్రభాతవార్త:*



రాఖీ పౌర్ణమి వేడుకలు పట్టణంలో ఘనంగా జరిగాయి. మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డులో కౌన్సిలర్ భూక్యా శ్రీనివాస్ ఇంట్లో ఆయన చెల్లెళ్లు, అక్కలు వచ్చి ఆయనకు రాఖీలు కట్టారు.

## ప్రభుత్వ విద్యాపరిరక్షణ కోసం ఉద్యమించాలి

*జూలూరుపాడు, ఆగస్టు 12 - ప్రభాతవార్త:*


నినాదాలు చేస్తూ ఏఐఎస్ఎఫ్ నాయకులు

ప్రభుత్వ విద్యా పరిరక్షణ కోసం విద్యార్థులు ఉద్యమించాలని ఏఐఎస్ఎఫ్ మాజీ జిల్లా నాయకుడు షేక్ చాంద్‌పాషా అన్నారు. ఏఐఎస్ఎఫ్ 87వ ఆవిర్భావ దినోత్సవాన్ని శుక్రవారం జూలూరుపాడులో జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆ సంఘం జెండాను ఆవిష్కరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యను వ్యాపారంగా మార్చి పేద మధ్య తరగతి విద్యార్థులకు విద్య అందని ద్రాక్షగా మార్చుతున్నారని ఆరోపించారు. స్వతంత్ర పోరాటంలో సంఘం ప్రధాన భూమిక పోషించిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై 87వ ఆవిర్భావ స్ఫూర్తితో సమరశీల పోరాటాలు నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చంద్ర నరేంద్రకుమార్, నాగుల్‌మీరా, గుండెపిన్ని వెంకటేశ్వర్లు, వంశీ, అఖిల్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి లా అసిస్టెంట్ పోస్టుల భర్తీకి రాతపరీక్ష

*కొత్తగూడెం, ఆగస్టు 12 - ప్రభాతవార్త:*



సింగరేణి కాలరీస్ కంపెనీలో ఖాళీగా ఉన్న లా అసిస్టెంట్ పోస్టులను ఇంటర్నల్ అభ్యర్థులతో భర్తీ చేసేందుకు శుక్రవారం స్థానిక మహిళా డిగ్రీ కళాశాలలో రాత పరీక్ష నిర్వహించారు. 5 పోస్టులకు గాను 42 మంది అభ్యర్థుళకు హాల్ టిక్కెట్లు జారీ చేయగా, మొత్తం 38 మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఈ రాత పరీక్ష నిర్వహణ పూర్తిగా కంప్యూటర్ ద్వారా మానవ ప్రమేయం లేకుండా, సెక్యూరిటీ, విజిలెన్స్ సిబ్బంది పర్యవేక్షణలో సీసీ కెమేరాల నిఘా మధ్య నిర్వహించడం జరిగింది. ఈ పరీక్షా కేంద్రాన్ని జీఎం పర్సనల్ బసవయ్య, డీజీఎం విజిలెనన్స్ శాస్త్రీలు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ చింతా శారద, డీజీఎం పర్సనల్ ధన్పాల్ శ్రీనివాస్, పర్సనల్ మేనేజర్ వేణుగోపాల్, సీనియర్ సెక్యూరిటీ ఆఫీసరన జాకీర్ హుస్సేన్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అన్నాచెల్లెల అనుబంధానికి ప్రతీక రక్షాబంధన్

*జూలూరూడు, ఆగస్టు 12 - ప్రభాతవార్త:*



అన్నా చెల్లెలు, అక్క తమ్ముళ్ల అనుబంధానికి ప్రతీకగా జరుపుకునే రక్షాబంధన్ వేడుకలను శుక్రవారం మండలంలో ఘనంగా జరుపు కున్నారు. మనుషుల మధ్య ప్రేమ, అనుబంధాలను, సంస్కారాన్ని, మంచితనాన్ని కలిపి వచ్చేది రక్షాబంధన్, శ్రావణమాసం పౌర్ణమి రోజున ఈ పండుగను కులమతాలకు అతీతంగా జరుపుకున్నారు. సంప్రదాయంగా అక్కా చెల్లెళ్ల వచ్చి అన్నా తమ్ముళ్లకు బొట్టు పెట్టి రాఖీలు కట్టారు. రక్షాబందన్‌ను పురస్కరించుకొని రాఖీల దుకాణాలు, స్వీట్ షాపులు వెలిశాయి.

# ఎమ్మెల్యేకు రాఖీలు కట్టిన మహిళా ప్రజా ప్రతినిధులు



పాల్వంచ, ఆగస్టు 12 - ప్రభాతవార్త: నియోజకవర్గ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావును బ్రహ్మకుమారీలు, మహిళా ప్రజా ప్రతినిధులు శుక్రవారం రాఖీలు కట్టారు. పాతపాల్వంచలోని ఆయన నివాసంలో రాఖీలు కట్టి స్వీట్లు తినిపించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, ఎంపీపీ భూక్యా సోనా, సీడీపీవో కనకదుర్గ, బ్రహ్మకుమారీలు బీకే మహేశ్వరి, అంజలి, బీకే పద్మజా, టీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా రాఖీ వేడుకలు

లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 12 - ప్రభాతవార్త:



మండలంలో రాఖీ సంబురాలు ఘనంగా నిర్వహించుకున్నారు. మహిళా ప్రజా ప్రతినిధులు కలిసి ఎమ్మెల్యే, ఇతర ప్రజా ప్రతినిధులు, పోలీసులకు రాఖీలు కట్టి ఆశీర్వచనం తీసుకున్నారు. రక్షాబంధన్ వేడుకలను జరుపుకున్నారు. ఎంపీటీసీల సంఘం జిల్లా అధ్యక్షురాలు కొల్లు పద్మ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావుకు రాఖీని కట్టారు. తమకు రాఖీలు కట్టిన మహిళా ప్రజా ప్రతినిధులకు పోలీసులు చీరాసారెను అందించారు.



## ఏరియా వర్క్‌షాప్‌లో జాతీయ జెండాలు పంపిణీ

కొత్తగూడెం సింగరేణి, ఆగస్టు 12 - ప్రభాతవార్త:



సింగరేణి కొత్తగూడెం ఏరియా వర్క్‌షాప్‌లో ఉద్యోగులకు శుక్రవారం జాతీయ జెండాలు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. వర్క్‌షాప్ హెచ్‌వోడీ టి.శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఈ జెండాలు పంపినీ జరిగింది. సీఎండీ శ్రీధర్ ఆదేశానుసారం ఏరియా జీఎం నరసింహారావు సూచనలతో కార్మికులు, ఉద్యోగులు, ఒప్పంద కార్మికులకు జెండాలు పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్, ఎలక్ట్రికల్ ఇంజనీర్ అనీల్, పిట్ సెక్రటరీ ఎండీ సత్తార్‌పాషా, పొదిల శ్రీనివాసరావు, వై.రవి, తిమోతి సామ్యూల్ సుధాకర్, యాకూబ్, ఉద్దీన్, రమేష్ బాబు, అల్లి విల్సన్, ఐమన్స్, జయరాజు, జే.రాజు, ఎస్కే ఆధార్ తదితరులు పాల్గొన్నారు.



## గత ఎంపీపీ అవినీతి కుంభకోణంపై పూర్తి విచారణ జరిపించాలి

పాల్వంచ రూరల్, ఆగస్టు 12 - ప్రభాతవార్త:



పాల్వంచ ఎంపీపీగా గతంలో పనిచేసిన బద్ది రామకృష్ణపై అవినీతి అక్రమాలపై పూర్తి విచారణ జరిపించాలని సేవాలాల్ సేన పాల్వంచ మండల అధ్యక్షుడు గుగులోత్ భద్రునాయక్ డిమాండన చేశారు. ఈ అంశంపై తాము లోకాయుక్తకు ఆశ్రయించడం జరిగిందని, దీనిపై ఈ నెల 13వ తేదీన గౌరవ డీఎల్పీవో సమక్షంలో విచారణ జరగనుందని, గతంలో ఫాగింగ్, మొక్కల అనేక రకాల కుంభకోణంలో బద్ది రామకృష్ణ చేసిన అవినీతిపై అనిన పంచాయతీల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు అధికారులకు ఫిర్యాదు చేశారని అన్నారు. గతంలో అధికారులకు ఫిర్యాదు చేసినా స్పందించలేదని, చాలా బాధాకరమని అన్నారు.

## వజ్రోత్సవ వేడుకల్లో ఉత్తమ ఉద్యోగులకు సన్మానం

కొత్తగూడెం సింగరేణి, ఆగస్టు 12 - ప్రభాతవార్త: 75 సంవత్సరాల స్వతంత్ర భారత వజ్రోత్సవాలను పురస్కరించుకొని సింగరేణిలోని 11 ఏరియాల నుంచి 11 మంది ఉద్యోగులను ఉత్తమ ఉద్యోగులుగా ఎంపిక చేయడం జరిగింది. క్రమం తప్పకుండా విధులకు హాజరవుతూ బాధ్యతాయుతంగా నడచుకుంటూ, ఎలాంటి ప్రమాదాలకు గురికాకుండా రక్షణ చర్యలు పాటిస్తూ, అత్యధిక ఉత్పత్తి సాధించేందుకు కృషి చేసినందుకు గాను ఈ 11 మందిని ఉత్తమ ఉద్యోగులుగా ఎంపిక చేయడం జరిగిందని జీఎం పర్సనల్ కే.బసవయ్య తెలిపారు. బెల్లంపల్లి ఏరియా నుంచి కాపు మోహన్‌రావు, మందమర్రి ఏరియా నుంచి పెంద్యం సత్యనారాయణ, శ్రీరాంపూర్ ఏరియా నుంచి ఆవిరినేని శ్రీనివాసరావు, ఎస్‌టీపీపీ నుంచి లలితకుమారి, ఆర్జీ1 నుంచి తన్నీరు శ్రీనివాస్, ఆర్జీ2 నుంచి మాదాసి రాంమూర్తి, ఆర్జీ3 ఏరియా నుంచి జక్కుల దామోదర్‌రావు, భూపాలపల్లి నుంచి మట్టా ఓదేలు, మణుగూరు నుంచి వెంకటరావు, ఇల్లెందు నుంచి జుట్టుగ శ్రీహరి, కొత్తగూడెం నుంచి కల్లూరి నరేందర్‌లు ఎంపికయ్యారు. వీరిని స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా సన్మానించనున్నారు.

## అఖిలభారత విద్యార్థి ఫెడరేషన్ 87వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఆగస్టు 12 - ప్రభాతవార్త:



అఖిలభారత విద్యార్థి ఫెడరేషన్ ఏఐఎస్ఎఫ్ 87వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను రామవరంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా కార్యదర్శి ఫహీం దాదా పాల్గొని పతాకాన్ని ఆవిష్కరిం చారు. స్వాతంత్ర్యం రాక పూర్వమే దేశంలోనే మొట్టమొదటి విద్యార్థి సంఘంగా ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నో మహానగరంలో పుట్టిందని అన్నారు. విద్యార్థుల సమస్యల పరిష్కారమే ప్రధాన ఎజెండాగా పనిచేస్తున్నామని చెప్పారు. రణధీర్, ప్రేమ్, వెంకట్, విజయ్ కాంత్, సన్నీ, వసీం, సతీష్, రాజు, సోహెల్, గిరిప్రసాద్, శివ తదితరులు పాల్గొన్నారు.




## బీజేపీ ఆధ్వర్యంలో రాఖీ వేడుకలు

లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 12 - ప్రభాతవార్త:



భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో రక్షాబంధన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మాలోత్ గాంధీ తన సోదరితో రాఖీ కట్టించుకున్నారు. మండల అధ్యక్షుడు పైడిపాటి రవీందర్ ఆధ్వర్యంలో ఎస్సై ప్రవీణ్‌కు మహిళా మోర్చా నాయకులు రాఖీలు కట్టారు. ప్రవీణ్, సమ్మక్క, శోభారాణి, నాగమణి, రాజేశ్వరి, సరస్వతిలు పాల్గొన్నారు.

## త్రివేణిలోఘనంగా రాఖీ వేడుకలు

లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 12 - ప్రభాతవార్త:



మండలంలోని త్రివేణి పాఠశాలలో శుక్రవారం రాఖీ పౌర్ణమి వేడుకలను నిర్వహించారు. బాలికలు బాలురకు రాఖీలు కట్టారు. మిఠాయిలు తినిపించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి, జగదీష్, సీఆర్‌వో మురళీకృష్ణ, ప్రిన్సిపాల్ వైవీ సురేష్, శ్రీనివాస్‌సింగ్, కిడ్స్ వైస్ ప్రిన్సిపాల్ సౌజన్యలు పాల్గొన్నారు.

## జిల్లాకేంద్రంలో జరిగే ర్యాలీకి ప్రజా ప్రతినిధులు, అధికారులు తరలి రావాలి

లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 12 - ప్రభాతవార్త:



స్వాతంత్ర వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా శనివారం జిల్లా కేంద్రంలో వివిధ ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులతో జరిగే ర్యాలీకి మన మండలం నుంచి ప్రజా ప్రతినిధులు, అధికారులు తరలి రావాలని ఎంపీడీవో రామారావు పిలుపునిచ్చారు. శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... శ్రీనగర్‌కాలనీ, అశోక్‌నగర్ కాలనీ, సంజయ్‌నగర్, లక్ష్మీదేవిపల్లి, ప్రశాంత్‌నగర్, లోతువాగు గ్రామస్థాయి అధికారులు, అంగన్‌వాడీ టీచర్లు, మహిళా సమాఖ్య సభ్యులు, విద్యార్థులు, పంచాయతీ కార్యదర్శులు, మండల స్థాయి అధికారులు అంతా హాజరయ్యేలా చూడాలని కోరారు. తహసీల్దార్ నాగరాజు, ఎంపీవో శ్రీనివాసరావు, ఎంఆర్ఐ రాంబాబు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో రాఖీ వేడుకలు

పాల్వంచ, ఆగస్టు 12 - ప్రభాతవార్త:



టీపీసీసీ మెంబర్ ఎడవల్లి కృష్ణ నివాసంలో రాఖీ వేడుకలు జరిగాయి. పాల్వంచ బ్రహ్మ కుమారీలు బీకే మహేశ్వరి, బీకే పద్మజ, బీకే అంజలిలు ఎడవల్లికి రాఖీలు కట్టి స్వీట్లు తినిపించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఘనంగా రాఖీ పౌర్ణమి





**బూర్గంపహాడ్ ప్రభాతవార్త :**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలం సమత్ భట్టుపల్లి గ్రామపంచాయతీలోని తన స్వగ్రామమైన కుర్నవల్లిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రికొత్తగూడెం జిల్లా టిఆర్ఎసన పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు వారి స్వగృహం నందు అన్న-చెల్లెలు, అక్క-తమ్ముళ్ల పవిత్ర బంధానికి పత్రిక అయినటువంటి దాఖి పర్వదినం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావుకి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలియజేసిన బూర్గంపహాడ్ జడ్పీటిసీ కామిరెడ్డి శ్రీలత. ఈ కార్యక్రమంలో కరగకగూడెం ఎంపీపీ రేగా కాళికా, లక్ష్మీపురం వార్డుసభ్యులు పాలం దివాకర్ రెడ్డి, రేగా కుటుంబ సభ్యులు, పలువురు టిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.


























# స్వాతంత్ర్య వజ్రోత్సవాలలో భాగంగా నేడు మెగా ర్యాలీ

**జిల్లా అదనపు కలెక్టర్**

**ఎన్.మధుసూదన్**

*ఖమ్మం ప్రభాతవార్త ఆగస్టు 12*

భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాలను పురస్కరించుకొని శనివారం మెగా ర్యాలీని నిర్వహించనున్నట్లు అదనపు కలెక్టర్ ఎన్.మధుసూదన్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ ప్రజ్ఞా సమావేశ మందిరంలో జిల్లాస్థాయి అధికారులతో భారత స్వాతంత్ర్య వజ్రోత్సవ మెగా ర్యాలీపై అదనపు డీసీపీ శబరీష్‌తో కలిసి అదనపు కలెక్టర్ సమీక్షించారు. జిల్లా అధికారులు, సిబ్బంది, కళాశాల, ఉన్నత పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు, ఎన్జీఓస్, పట్టణ ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని ర్యాలీని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు. ఇట్టి ర్యాలీలో శాఖలవారీగా అధికారులు సిబ్బంది అందరూ పాల్గొంటారని ర్యాలీ పాల్గొనే విషయమై వారి



వారికి కేటాయించిన ప్రదేశాలలో ముందస్తుగా చేరుకొని సిద్ధంగా ఉండాలన్నారు. శనివారం ఉదయం 9గంటలకు రెండు కిలోమీటర్ల పొడవున రూపొందించిన జాతీయ పతాకం ర్యాలీలో ప్రత్యేక ఆకర్షణగా నిలువనుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ ర్యాలీలో పాల్గొని జాతీయ సమైక్యతను చాటుతూ దేశ ఔన్నత్యాన్ని నలుదిశలా చాటిచెప్పాలని కోరారు. సమావేశంలో అడిషనల్ డిసిపి సుభాష్ చంద్రబోస్, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణా ధికారి వి.వి.అప్పారావు, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి విద్యాచందన, జిల్లా సాంఘీక సంక్షేమ శాఖ అధికారి కె.సత్యనారాయణ, జిల్లా రెవెన్యూ అధికారి శిరీష, జిల్లా పంచాయతీ అధికారి హరిప్రసాద్, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖాధికారి రవిబాబు, ఆర్.సి.ఓ. జ్యోతి, జిల్లా క్రీడాభివృద్ధి అధికారి పరంధామరెడ్డి, రీజనల్ స్పోర్ట్స్ కో-ఆర్డినేటర్ శ్రీదేవి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సర్వజ్ఞ పాఠశాలలో రక్షాబంధన్ వేడుకలు

*ఖమ్మంవిద్యావిభాగం ఆగస్ట్ 12 ప్రభాతవార్త*



స్థానిక వీడియోస్ కాలనీలో గల సర్వజ్ఞ పాఠశాల నందు శుక్రవారం రక్షాబంధన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థినిలు విద్యార్థులకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్వీ నాగేంద్రకుమార్, నీలిమ పాల్గొని రక్షాబంధన్ ప్రాముఖ్యతను తెలుపుత రక్షాబంధన్ సోదరీ, సోదరీమణుల అత్యంత పవిత్రంగా వారి బాంధవ్యం కలకాలం నిలవాలని జరుపుకునే పండుగ అని, అన్నకు చెల్లి అండగా, చెల్లికి అన్నతోడుగా జీవితాంతం ఉంటామని భరోసా ఇచ్చే పండుగని, రక్షాబంధన్ పండుగను రాఖీపండుగని, రాఖీ పౌర్ణమి అని అంటారని తెలిపారు. సోదరి ప్రేమ, అనురాగం, ఆప్యాయత రక్షణగా నిలిచేతత్వం, విశాలదృక్పథం మేళవింపుగా రాఖీ పండుగను పేర్కొంటారన్నారు. కుటుంబంలో చిన్ననాటి నుంచి ఆప్యాయతలు పంచుకుంటూ కష్టసుఖాల్లో కలిసి ఉండి అనుబంధాలను సోదరీ సోదరులు రక్షాబంధన్ రోజు చాటుకోవటంతో సోదర ప్రేమ మరింత బలపడుతుందన్నారు. రక్షాబంధన్ రోజు సోదరీమణులు, సోదరుల ముంజేతికి రక్షకట్టి మిఠాయి తినిపిస్తారని వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు, ప్రిన్సిపల్ కె.మానస, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రెజోనెన్స్ పాఠశాలలో రాఖీ వేడుకలు

*ఖమ్మంవిద్యావిభాగం ప్రభాతవార్త ఆగస్టు 12*




స్థానిక శ్రీనగర్ కాలనీలో గల రెజోనెన్స్ స్కూల్‌లో రాఖీపూర్ణిమ వేడుకలను ఘనంగా నిర్వహించారు. రెజోనెన్స్ స్కూల్ శ్రీనగర్‌లో రక్షాబంధన్ వేడుకలలో విద్యార్థినులు విద్యార్థులకు రాఖీలను కట్టి వారందరూ వారి లక్ష్యాలను, విజయాలను సాధించాలని ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని కోరుతూ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల డైరెక్టర్ కొండా శ్రీధర్‌రావు ఈ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ తరతరాలుగా వస్తున్న భారతీయ సంప్రదాయ రాఖీపండుగ విశిష్టతను తెలియజేస్తూ రాఖీ అనగా రక్షణ, బంధన్ అనగా సూత్రం అని అక్కా, చెల్లెళ్లు తమ సోదరులు చేసే ప్రతి మంచి పనిలో విజయాలను సాధించాలని నుదుటన తిలకం దిద్ది చేతికి రక్షాబంధన్ కట్టి హారతి ఇచ్చి, ఆశీర్వాదం తీసుకుంటారని సోదరులు తమ అక్కా, చెల్లెళ్లకు ఎల్లప్పుడు మీకు నేను రక్షణగా ఉంటానని ఆశీర్వదించి, మంచి బహుతులను అందజేస్తారని రెజోనెన్స్ స్కూల్ శ్రీనగర్ విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మన సంస్కృతి సంప్రదాయాలను వారి జీవితంలో ఒక భాగంగా పెంపొందిస్తామని తెలియజేస్తూ అందరికీ రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. పాఠశాల డైరెక్టర్ కృష్ణవేణి పురాణగాథతో రాఖీపౌర్ణమి విశిష్టతను విద్యార్థులకు కళ్లకు కట్టినట్లుగా వివరించారు. పాఠశాల ప్రిన్సిపల్ మర్సకట్ల ప్రసన్నరావు, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొని విజయవంతం చేశారు.

## 27వ డివిజన్‌లో

# డెంగ్యూ జ్వరాలతో ఆందోళన

*కార్పొరేషన్ ఆగస్టు 12 ప్రభాతవార్త*

నగరపాలక సంస్థ పరిధిలోని 27వ డివిజన్ అయ్యప్పస్వామి టెంపుల్ నుండి ఎస్.ఎఫ్.ఎస్. స్కూలు వరకు గల ప్రాంతంలో నివశించే ప్రజల్లో కొందరు డెంగీ జ్వరం బారిన పడ్డారు. ఆ ప్రాంతంలో ఖాళీ స్థలాలు ఎక్కువ ఉండి వాటిలో పిచ్చిమొక్కలు, వర్షపు నీరు నిల్వ ఉండి దోమలకు నిలయంగా మారుతున్నాయని అక్కడి వారు ఆ డివిజన్ శానిటరీ ఇన్‌స్పెక్టర్‌కు, జవాన్‌కు మొరపెట్టుకున్నా ఆ ఖాళీ స్థలాలను శుభ్రం చేయించటం గాని నీటి నిల్వలున్న ప్రాంతంలో దోమలనిరోధక ఆయిల్‌బాల్స్ వేయటం, దోమల మందు పిచికారీ చేయటం కానీ చేయ్యలేదు. దీంతో దోమలు ఎక్కువై ప్రాంతవాసులకు కంటిమీద కునుకులేకుండా చేస్తున్నాయి. అధికారులు తక్షణమే స్పందించి ఆయిల్‌బాల్స్ వేయించి, దోమలమందును పిచికారీ చేయించి, బ్లీచింగ్‌తో డ్రైనేజీలను శుభ్రం చేయించాలని ఆ ప్రాంతవాసులు కోరుతున్నారు.



## టిఎస్ ఎంసెట్‌లో రెజోనెన్స్ ప్రభంజనం

*ఖమ్మంవిద్యావిభాగం ఆగస్టు 12 ప్రభాతవార్త*

తెలంగాణ ఎంసెట్-2022 ఇంజనీరింగ్, అగ్రికల్చర్ నేడు ప్రకటించిన ఫలితాలలో రెజోనెన్స్ విద్యార్థులు రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ర్యాంకులు సాధించి ఖమ్మం జిల్లాలోనే అగ్రగామిగా నిలిచారు. ఇంజనీరింగ్ విభాగంలో జి.దేవిసుమంత్ 35, జె.సంజయ్ 106, బి.జయసాయి 690, ఆర్.వర్మ 1111, పి.దీక్షిత్‌రెడ్డి 1384, టి.శివకృష్ణ 1782, వి.కౌటిల్య 2262, పి.ప్రణవ్‌తేజ 2437, కె.సాయి 3300 ర్యాంకులు సాధించారు. అగ్రికల్చర్ విభాగంలో కె.లోకేష్ 607, సి.హెచ్.సాయికీర్తన్ 1221, యస్.రిషిక 1471, వై.వైష్ణవి 2787, యం.కావ్యశ్రీ 3250, యం.భార్గవ్ 4202 ర్యాంకులు సాధించారు. ఈ సందర్భంగా డైరెక్టర్స్ ఆర్.వి.నాగేంద్రకుమార్, కె.శ్రీధర్‌రావు మాట్లాడుతూ ఇంతటి ఘనవిజయం సాధించటానికి పటిష్టమైన ప్రణాళిక, అనుభవజ్ఞులైన అధ్యాపక బృందం, బోధనానుభవం కలిగిన మేనేజ్‌మెంట్ ఈ విజయానికి కారణమని తెలియజేస్తూ ఇంటర్‌తో పాటే జేఈఈ, ఐఐటి, నీట్ వంటి జాతీయ స్థాయి, ఎంసెట్ వంటి రాష్ట్రస్థాయి పోటీ పరీక్షలకు తగు శిక్షణనివ్వడం వలన ఇంతటి అద్భుత ఫలితాలు సాధించామని తెలిపారు. సాధారణ విద్యార్థులతో సైతం అత్యుత్తమ ఫలితాలు సాధించామన్నారు. ప్రతి విద్యార్థిపై వ్యక్తిగత శ్రద్ధ మూలంగానే ఇంతటి ఘనవిజయం సాధించామని తెలిపారు. ఈ విజయానికి కారణమైన విద్యార్థులను అధ్యాపకులను, తల్లిదండ్రులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్స్ ఆర్.వి.నాగేంద్రకుమార్, కె.శ్రీధర్‌రావు, ప్రిన్సిపల్స్ సతీష్, ఎం.భాస్కర్‌రెడ్డి, శాంతి, అధ్యాపకులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## స్మార్ట్‌కిడ్జ్ పాఠశాలలో ఘనంగా రాఖీవేడుకలు

*ఖమ్మంవిద్యావిభాగం ఆగస్టు 12 ప్రభాతవార్త*

ఖమ్మం నగరంలోని స్మార్ట్‌కిడ్జ్ పాఠశాలలో రాఖీపండుగను ఘనంగా నిర్వహించారు. అన్నాచెల్లెలి అనుబంధానికి ప్రతీకగా రక్షాబంధన్ యొక్క విలువలను విద్యార్థులకు, చిన్నారులకు తెలియజేస్తూ ఉపాధ్యాయులు విద్యార్థులకు చక్కగా వివరించారు. విద్యార్థులు ఒకరికొకరు రాఖీలు కట్టుకొని పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకొని స్వీట్లు తినిపించుకున్నారు. వివిధ వర్ణాల పూలతో తయారుచేసిన అతిపెద్ద రాఖీని విద్యార్థులు ప్రదర్శిస్తూ ఆనందోత్సాహాల మధ్య రాఖీ రూపంలో కూర్చుని ఆనందాన్ని వ్యక్తం చేశారు. కులమత భేదం లేకుండా అన్నా చెల్లెలు ఆప్యాయతకు అనురాగం రక్షాబంధన్ అనాది నుండి వస్తుందని



అన్నయ్యకు మంచి జరగాలని ఎప్పుడు సుఖ సంతోషాలతో ఉండాలని చెల్లెలు కట్టే బంధం రక్షాబంధన్‌గా ఏర్పడి ముందుకు నడిపిస్తుందని విద్యార్థులకు ఉపాధ్యాయులు వివరించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య మాట్లాడుతూ అన్నా చెల్లెలు ఆత్మీయతకు వారి మధ్య ఉన్న బంధానికి ప్రతీకగా రక్షా బంధన్‌ను జరుపుకుంటున్నా మని అందరూ స్నేహంతో మెదిలి ఆ బంధాన్ని జాగ్రత్తగా కాపాడుకోవాలని రాఖీపౌర్ణమి విలువను తల్లిదండ్రులు తమ పిల్లలకు సంస్కృతి సంప్రదాయాలు నేర్పాలని ఆయన అన్నారు. పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, పాఠశాల ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.




# ఘనంగా ఆజాదీకా అమృత్ మహోత్సవ్ కార్యక్రమం

*అశ్వాపురం,ఆగష్టు12,ప్రభాతవార్త.*

ఆజాదీకా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం అశ్వాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1985-86బ్యాచ్ 10వ తరగతి పూర్వవిద్యార్థుల ఆధ్వర్యంలో,ప్రభుత్వ జూనియర్ కళాశాల మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల సహకారంతో 75మీటర్ల జాతీయ పతాకాన్ని గౌతమీనగర్ కాలనీ గేటువద్ద నుండి బస్టాండ్ మీదుగా ప్రభుత్వ జూనియర్ కళాశాల వరకు తిరంగ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా తహశీల్దార్ వి సురేష్‌కుమార్ మాట్లాడుతూ దేశ సమైక్యతను,పింగళి వెంకయ్య రూపొందించిన జాతీయ పతాకాన్ని సహృదయంతో వెలుగెత్తిచాటిన పూర్వవిద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పీటీసీ సూదిరెడ్డి సులక్షణ,అశ్వాపురం సర్పంచ్ బానోత్ శారద, ఉపసర్పంచ్ భూక్యా చందూలాల్,



ఎంపీటీసీలు కందుల దుర్గాభవాని,తుళ్ళూరి గంగాభవాని, సీఐ చెన్నూరి శ్రీనివాస్,ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్స్‌పాల్ సత్యప్రకాష్, పూర్వవిద్యార్థుల చారిటబుల్ ట్రస్ట్ వైస్ ప్రెసిడెంట్ కోలా సత్యావతి,తుళ్లూరి ప్రకాష్,కోశాధికారి నంబూరి వెంకటేశ్వర్లు,డైరెక్టర్లు బొల్లం ఐలయ్య,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ పాల్గొన్నారు.

**అల్పాహారం అందజేసిన ముస్లిం మైనారిటీ సంక్షేమసంఘం :** ఆజాదీకా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులకు, అధికారులకు, ఉపాధ్యాయులకు,విద్యార్థులకు ముస్లిం మైనారిటీ సంక్షేమసంఘం ఆధ్వర్యంలో బిస్కట్లు,త్రాగునీరు పంపిణీ చేశారు.

## రక్తదాన శిబిరం విజయవంతం

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు12:*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం ఏరియా ఆస్పత్రిలో సింగరేణి కాలరీస్ ఆధ్వర్యంలో భరోసా వెల్ఫేర్ సొసైటీ సౌజన్యంతో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ రక్తదానశిబిరంలో సింగరేణీయులు, ఉద్యోగులు పాల్గొని విజయవంతం చేశారు. తొలుత ఈశిబిరాన్ని ఏరియా జీఎం జక్కం రమేష్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటూ జీఎం డి.లలిత్‌కుమార్, డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్, టీబీజీకేఎస్ వైస్‌ప్రెసిడెంట్ వి.ప్రభాకర్‌రావు, ఏరియా ఆస్పత్రి వైద్యులు డాక్టర్ శేషగిరి, డాక్టర్ రమణయ్య, పర్సనల్ అధికారులు సింగు శ్రీనివాస్, వి.రామేశ్వరరావు, సెక్యూరిటీ ఆఫీసర్ అబ్దుల్ షబ్బీరుద్దీన్, టీబీజీకేఎస్ నాయకులు అబ్దుల్ రవూఫ్, కోటా శ్రీనివాసరావు, వెల్ఫేర్ ఆఫీసర్ నరేష్, భరోసా వెల్ఫేర్ సొసైటీ బాధ్యులు ఎండీ.అమీనుద్దీన్, సంకల్ప స్వచ్ఛందసంస్థ బాధ్యులు రవి తదితరులు పాల్గొన్నారు.

## నేడు వజ్రోతవ ర్యాలీ

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు12:*

ఈనెల 13న మణుగూరు పట్టణంలో భారత స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా నిర్వహిస్తున్న వజ్రోత్సవ ర్యాలీని నిర్వహిస్తున్నట్లు మణుగూరు తహశీల్దార్ కే.నాగరాజు, సీఐ ముత్యం రమేష్‌లు శుక్రవారం తెలిపారు. ఈ ర్యాలీలో ముఖ్యఅతిథిగా ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, టీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు హాజరవుతారని, మణుగూరు వందపడకల ఆస్పత్రి నుంచి సురక్షాబస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఉదయం 10గంటలకు జరగనున్న ర్యాలీలో ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్, స్కౌట్స్‌అండ్‌గైడ్స్ విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రభుత్వ ఉద్యోగులు, మండల, గ్రామస్థాయి బృందాలు, బీటీపీఎస్, ఎన్‌సీసీఎల్ ఉద్యోగులతో ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని, ఈ ర్యాలీలో మండల ప్రజలు, విద్యార్థులు, ప్రజాసంఘాలు, ప్రభుత్వేతర సంస్థలు, అన్నివర్గాలకు చెందిన పౌరులు స్వచ్ఛందంగా అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

## ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కేఎల్.మహేంద్ర వర్ధంతి

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు12:*

మణుగూరు ఏరియా ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పీవీకాలనీలో సింగరేణికాలరీస్ వర్కర్స్ యూనియన్ మాజీ అధ్యక్షులు స్వర్గీయ కామ్రేడ్ కేఎల్.మహేంద్ర 15వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఏరియా బ్రాంచి సెక్రటరీ వై.రాంగోపాల్ కేఎల్ మహేంద్ర చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైస్‌ప్రెసిడెంట్ బి.వీరస్వామి, ట్రెజరర్ ఎంవీ.రామనర్సయ్య, ఆఫీస్ బేరర్స్ గోపిశెట్టి శివయ్య, ఎస్కే.సుబానీ, ఆవుల నాగరాజు, డి.మల్లేష్, ఎం.యోహాన్, కె.శంకర్‌రావు, బి.కృష్ణ, వి.శ్రీనివాస్, మధుబాబు, రామారావు తదితరులు పాల్గొన్నారు.




## రాఖీ పండుగ వేడుకలు

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు12:*



మణుగూరు మండల స్త్రీశక్తి భవన్‌లో 75వ స్వాతంత్ర్య దినోత్సవ వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా రాఖీ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, మీడియా సభ్యులకు, అధికారులకు మహిళలు రాఖీలు కట్టి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా మణుగూరు తహశీల్దార్, మున్సిపాలిటీ కార్యాలయాల్లో రాఖీ పండుగ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, ఎంపీపీ కారం విజయకుమారి, మణుగూరు తహశీల్దార్ కే.నాగరాజు, ఎంపీడీవో వీరబాబు, మున్సిపల్ కమిషనర్ మాధవి, ఎంపీవో వెంకటేశ్వరరావు, కోఆప్షన్ సభ్యులు జావిద్‌పాషా, టీఆర్ఎస్‌పార్టీ నాయకులు బొలిశెట్టి నవీన్, బి.నర్సింహారావు, రమాదేవి పాల్గొన్నారు.



## మానవత్వం పరిమళించిన వేళ

**-రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బాధిత కుటుంబ సభ్యులకు రూ.10వేలు అందజేసిన ఎస్సై రాజ్‌కుమార్**

*మణుగూరు రూరల్,ఆగస్టు 12 ప్రభాతవార్త:*



పోలీస్ అధికారులంటే ప్రజల సమస్యలు పరిష్కరించడమే కాదు.. ఆపదలో ఉన్న వారికిఅండగా నిలవాలని మరో సారినిరుపించారు మణుగూరు పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఎస్సై.రాజ్‌కుమార్.. ఇటీవల ములుగు జిల్లా మంగపేట వద్ద జామాయిల్ లారీ బోల్తా పడిన ఘటనలో చుంచుపల్లికి చెందిన కల్తీ వెంకన్న,గౌరిదేవి కుమారుడు దిలీప్ మృతి చెందటం చాలా బాధాకరమన్నారు. మృతుడి కుటుంబ సభ్యుల ఆర్థిక ఇబ్బందులు తెలుసుకున్న ఎస్సై.రాజ్‌కుమార్ శుక్రవారం చు ంచుపల్లి వారి స్వగ్రామం చేరుకొని మృతుని కుటుంబసభ్యులకు రూ.10 వేలు ఆర్థిక సహకారం అందజేసి మానవత్వం చాటుకున్నారు. భాధ్యత గల పోలీస్ అధికారిగా తన కర్తవ్యాన్ని నిర్వర్తిస్తున్నారు.

## మణుగూరు ఏరియా అత్యుత్తమ కార్మికులు వీరే

**- ఈ నెల 15న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఉత్తమ కార్మికులకు సన్మానం**

**- మణుగూరు ఏరియా అధికార ప్రతినిధి డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్**

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు12:*

పనిలో రక్షణ అంకితభావంతో సంస్థ నిర్ధేశించిన లక్ష్యాల సాధనకు పనిచేసిన మణుగూరు ఏరియాలోని 9మందికార్మికులను ఉత్తమ కార్మికులుగా ఎంపిక చేశారు. ఈ నెల 15వ తేదీన పీవీకాలనీ కమ్యూనిటీహాలు నందు జరిగే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా



ఏరియా అధికారులు ఉత్తమ కార్మికులను సన్మానించనున్నట్లు మణుగూరు ఏరియా అధికార ప్రతినిధి సలగల రమేష్ శుక్రవారం తెలిపారు. పీకేఓసీ-2 గని నుంచి జి.లక్ష్మీనారాయణ(ఈపీ ఆపరేటర్), సీహెచ్.శ్రీనివాసరావు(ఈపీ ఫిట్టర్ అండ్ మెకానిక్), పీకేఓసీ-4 నుంచి మంతెన సుబ్బరాజు(హెడ్ఓవర్‌మెన్), మణుగూరు ఓసీ నుంచి పోతూరి కిరణ్‌వర్మ(హెడ్ఓవర్‌మెన్), గోరంట్ల మోహన్‌బాబు(ఈపీ ఎలక్ట్రీషియన్), కేపీయూజీ నుంచి జి.పాండురంగయ్య(సీనియర్ మైనింగ్ సర్దార్), కేసీహెచ్‌పీ నుంచి రాపర్తి శేఖరం(హెల్పర్), ఏరియా వర్క్‌షాప్ నుంచి మదిర సీతారామిరెడ్డి(ఫోర్‌మెన్ ఇన్‌చార్జి(ఈ)), ఓసీస్టోర్స్ నుంచి సీ హెచ్. చంద్రశేఖర్(డిప్యూటీ సూపరింటెండ్)లను ఉత్తమ కార్మికులుగా ఎంపిక చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

**- బెస్ట్ ఎన్‌సీడబ్ల్యూఏ ఉద్యోగిగా ఎం.వెంకట్‌రావు**

మణుగూరు ఏరియా కేసీహెచ్‌పీలో ఫిట్టర్‌గా పనిచేస్తున్న ఎం.వెంకట్‌రావు ఉత్తమ ఎన్‌సీడబ్ల్యూఏ ఉద్యోగిగా ఎపికయ్యారు. ఆగస్టు 15న కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో జరిగే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల కార్యక్రమంలో సింగరేణి సంస్థ సీఅండ్ఎండీ ఎన్.శ్రీధర్ సన్మానించనున్నట్లు మణుగూరు ఏరియా అధికార ప్రతినిధి ఎస్.రమేష్ శుక్రవారం తెలిపారు.

# కన్నుల పండువగా రాఖీ పౌర్ణమి

### -పురపాలక కార్యాలయంలో ఘనంగా రాఖీ పండుగ





*ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:*

అన్నా చెల్లెల్లకు అపురూపమైన పర్వదినం రాఖీ పర్వదినాన్ని ఇల్లెందు పురపాలక కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. మెమ్మా సిబ్బందితో పాటు పలువురు కౌన్సిలర్లు రాఖీ పర్వదినంను పురస్కరించుకుని ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావుకు రాఖీలను కట్టి శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ అన్న, తమ్ముళ్లకు శ్రీరామ రక్షగా భావిస్తూ ప్రతియేటా పౌర్ణమినాడు ఈ రాఖీ పౌర్ణమి వేడుకను జరుపుకుంటున్నట్లు తెలిపారు. రాఖీ పౌర్ణమి వేడుకతో అన్నా చెల్లెల్లు, అక్కా తమ్ముళ్లు కలుసుకుని అన్నా, తమ్ముళ్లకు రక్ష బంధన్‌లను కట్టడం ఆనవాయితీగా వస్తుందని ఈ సంవత్సరం 75 వసంతాల వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా పురపాలక కార్యాలయంలో ఈ వేడుకలను జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. రక్షా బంధన్ వేడుకల్లో భాగంగా అందరూ సుఖసంతోషాలతో ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కౌన్సిలర్లు, మెమ్మా సిబ్బంది తదతరులు పాల్గొన్నారు.

**వైస్‌ఛైర్మన్ ఇంట్లో రక్షా బంధన్ వేడుకలు**

ఇల్లెందు మున్సిపల్ వైస్ ఛైర్మన్ జానీపాష పురపాలక కార్యాలయంలో నిర్వహించిన రక్షాబంధన్ వేడుకలకు హాజరు కాకపోవడంతో పలువురు కౌన్సిలర్లు నేరుగా ఆయన నివాసానికి వెళ్లి రాఖీ కట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్కా, చెల్లెల్లు అందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఆడపడుచులు కట్టే ఈ రక్షాబంధన్ తమకు ఎంతో ధైర్యాన్ని ఇస్తుందని అన్నారు.

# రాఖీ దుకాణాలపై మున్సిపాలిటీ కొరడా

### -అనుమతులు లేవంటూ రూ.500 జరిమానా -అసహనం వ్యక్తం చేస్తున్న దుకాణా దారులు

*ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:*



రాఖీ పర్వదినంను పురస్కరించుకుని ప్రతి యేటా పలు దుఖాణాదారులు తమ దుకాణాల ఎదుట రాఖీ విక్రయాలను కొనసాగిస్తున్నారు. అదే విధంగా ఈ సంవత్సరం సైతం దుఖాణా దారులు భారీగా రాఖీ దుఖాణాలను ఏర్పాటు చేశారు. ఐతే ఈ సంవత్సరం గతంలో ఎన్నడూ లేని విధంగా పురపాలక అధికారులు దుఖాణాలు ఏర్పాటు చేసిన వారి నుంచి అనుమతులు లేవంటూ ఒక్కో దుఖాణంకు రూ.500వరకు జరిమానా విధిస్తూ ఆదేశాలన జారీ చేసింది. శుక్రవారం పురపాలక సిబ్బంది దుఖాణాల వద్దకు వెళ్లి రూ.500 కట్టాలంటూ నేరుగా రశీదులను ఇవ్వడతో ఒక్కసారిగా దుఖాణాదారులు ఖంగుతిన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా కేవలం రెండు రోజులకు చిన్నపాటి వ్యాపారానికే రూ.500 కట్టాలా అంటూ ప్రశ్నించారు. ఏది ఏమైనా మున్సిపల్ కమిషనర్ ఆదేశాల ప్రకారం దుఖాణాల యజమానులు కట్టాల్సిందే నంటూ సిబ్బంది పేర్కొనడంతో దుఖాణా దారులు ఒకింత అసహనానికి గురయ్యారు. గతంలో ఎన్నడూ లేని విధంగా కేవలం రెండు రోజులకే రాఖీ దుఖాణాలకు పన్నులు విధించడం బాధాకరమని అన్నారు. ఒక వైపు తై బజారుకు రుసుం కడుతున్నప్పటికీ మరో వైప మున్సిపాలిటీకి చెల్లించడమేంటని తై బజారు నిర్వాహకురాలు సైతం సంబందిత అధికారులతో వాగ్వాదం పెట్టుకున్నట్టు సమాచారం. ఏది ఏమైనా గతంలో ఎన్నడూ లేని విధంగా ఇలా డబ్బులు వసూళ్ల చేయడం సరికాదని పలువురు దుఖాణా దారులు ఆవేదన వ్యక్తం చేశారు.

# విద్యారంగ సమస్యలపై నిరంతర పోరాటం

*ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:*



విద్యారంగ సమస్యలపై నిరంతరం పోరాడుతూ విద్యార్థుల సమస్యల పరిష్కారంకై కృషి చేస్తున్నది ఏఐఎస్ఎఫ్ అని ఆ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ హరీశ్‌గౌడ్ అన్నారు. శుక్రవారం ఏఐఎస్ఎఫ్ 87వ ఆవిర్భావ దినోత్సవంను పురస్కరించుకుని పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1936 ఆగస్టు 12న లక్నోలోని బెనారస్ యూనివర్సిటీలో ఆవిర్భవించిన నాటి నుంచి నేటి వరకు సంఘం ఆధ్వర్యంలో అనేక పోరాటాలను నిర్వహించినట్లు తెలిపారు. స్వాతంత్ర్య ఉద్యమంలో సైతం సంఘం అనేక పోరాటాలను నిర్వహించిందని అన్నారు. చదువుతో పోరాటు చదువుకై పోరాడు అనే నినాదంతో నిత్యం విద్యార్థుల సమస్యలపై గళం విప్పుతున్న ఏకైక సంఘమన్నారు. విద్యారంగ సమ్యలపై నిత్యం పోరాడుతూ భావిష్యత్తు తరాల విద్యార్థులకు సమస్యలు లేని విద్యావ్యవస్థను అందించాలనేదే తమ ఉద్దేశ్యమని అదే నినాదంతో ముందుకు సాగుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు వినయ్, నరేశ్, హరి, రాకేశ్, వివేక్, కళ్యాణ్, నాగరాజు, పవన్, లక్ష్మణ్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

### రోడ్డు ప్రమాదంలో సీనియర్ పాత్రికేయుడికి తీవ్రగాయాలు

*ఇల్లెదు అర్బన్, ప్రభాతవార్త:*



రోడ్డు ప్రమాదంలో తీవ్రగాయాలపాలైన సీనియర్ పాత్రికేయుడు పెద్దబోయిన రవిందర్‌ను ఇల్లెందు ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు,పలురువు పాత్రికేయులు ఆయనను శుక్రవారం పరామర్శించారు. గురువారం రాత్రి సమయంలో ద్విచక్రవాహనంపై వస్తుండగా ఒక్కసారిగా వాహనం అదుపుతప్పడంతో పాత్రికేయుడు రవిందర్ ఎడమ చేతికి ఫ్రాక్చరైంది. ఈ విషయం తెలుసుకున్న ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు గుర్రం రాజేశ్, ప్రధాన కార్యదర్శి సరికొండ ప్రసాద్‌తో పాటు పలువురు పాత్రికేయులు రవిందర్‌ను పరామర్శించారు. అదే విధంగా కెమిస్ట్,డ్రగ్గిస్ట్ అధ్యక్షులు పసుమర్తి లక్ష్మణ్‌రావు సైతం రవిందర్‌ను పరామర్శించినవారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు మాటేటి మధు, ఆవుల భాస్కర్‌రావు, తమ్మిశెట్టి వెంకటేశ్వర్‌రావు, తాడూరి శేఖర్, సురేశ్‌లు ఉన్నారు.

### ఘనంగా రాఖీ వేడుకలు

*ఇల్లందురూరల్,ప్రభాతవార్త:*



అన్నా,చెల్లల అనుబంధానికి ప్రతీకగ నిలిచే రక్షాబంధన్ వేడుకలను పట్టణ,మండల ప్రజలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు.కరోనా తరువాత ప్రత్యేక్షంగా నిర్వహించుకునే అవకాశం లబించటంతో ఈ ఏడు వేడుకలు సాగాయి.దూర ప్రాంతాల నుంచి అక్కా చెల్లలు వారి అన్నదమ్ములకు రాఖీలను కట్టేందుకు వారి తల్లిగారి,సోదరుల ఇంటికి రావటంతో ప్రతి ఇళ్ళు అడపడుచులతో కళకలాడాయి. 24 ఏరియాలోని సాయి ప్రతిమా అల్లారు ముద్దుగా పెంచుకుంటున్న కుక్క (మింటు)కు తన సోదరుడు సాయి ప్రవీన్‌తోపాటు రాఖీ కట్టి తనజంతువులపైఉన్నప్రేమన ప్రకటించుకున్నారు.




### కాంగ్రెస్‌లో గెలిచిన ఎమ్మెల్యే రాజీనామ చేస్తే అభివృద్ధి



*టేకులపల్లి, ప్రభాతవార్త:*

ఇల్లందు నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ నుండి గెలుపొందిన శాసన సభ్యురాలు బానోత్ హరిప్రియ రాజీనామ చేస్తే నియోజకవర్గం అభివృద్ధి చేందుతుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి భూక్య మంగీలాల్ నాయక్ అన్నారు. శుక్రవారం కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. హూజురాబాద్‌లో టీఆర్ఎస్ పార్టీ నుండి గెలుపొందిన ఈటల రాజేందర్ ఆ పార్టీకి, ఎమ్మెల్యే పదవికి రాజీనామ చేసి ఉప ఎన్నికల్లో వెళ్లినందుకు ఎన్నికల పేరుతో దళిత బంధు పథకం ప్రవేశ పెట్టారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నుండి గెలుపొందిన మునుగోడు శాసనసభ్యుడు కాంగ్రెస్ పార్టీకి,ఎమ్మెల్యే పదవికి రాజీనామ చేసి ఉప ఎన్నికలకు పోవడంతో 2018 నుండి పెండింగ్‌లో ఉన్న 10లక్షల పెన్షన్‌లు మంజూరు చేస్తానని సీయం ప్రకటించారని అన్నారు. హూజురాబాద్, మునుగోడు నియోజకవర్గాలను గమనించి కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలతో గెలుపొందిన ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యురాలు బానోత్ హరిప్రియా రాజీనామా చేయాలని కోరారు. కార్యక్రమంలో దేవానాయక్, నల్లమాజు స్వప్న, దళ్‌సింగ్‌నాయక్, రెడ్యానాయక్, నరసింహారావు, పాల్గొన్నారు.

### ఘనంగా ఆవిర్భావ దినోత్సవం

*టేకులపల్లి, ప్రభాతవార్త:*



టేకులపల్లిలలో 87వ ఏఐఎస్ఎఫ్ ఆవిర్భావ దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జెండా విష్కరణ చేశారు. పలురువురు మాట్లాడారు. సుదీర్ఘ చరిత్ర కలిగిన ఏఐఎస్ఎఫ్ 1936 ఆగస్టు 12న ఆవిర్భావించిందని నాటి నుండి భరతమాతను పరాయి పాలన నుండి విముక్తి కలిగించేందుకు వీరాచిత పోరాటం చేసి ఎంతో మంది అమరులయ్యారని తెలంగాణ సాయుధ పోరాటంలో సైతం క్రీయశీలకంగా పనిచేసేఇనటువంటి దేశంలో మొదటి విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ మాత్రమేనని అన్నారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కౌన్సిల్ గుగులోత్ రాంచందర్, నాయకులు ఎజ్జు భాస్కర్, శ్రీరాములు, వీరభద్రం, గుగులోత్ సోని, యువరాజు తదితరులు పాల్గొన్నారు.

### యువకుల అవగాహన పోటీ పరీక్ష సదస్సు

*టేకులపల్లి, ప్రభాతవార్త:*



ఈ నెల 14న ఇల్లందు పట్టణంలో పెన్షనర్స్ భవనంలో యువకులకు అవగాహన పోటీ పరక్షల సదస్సు నిర్వహించబడునని బిఎస్పీ నియోజకవర్గ అద్యక్షుడు బదావత్ ప్రతాప్ తెలిపారు. శుక్రవారం టేకులపల్లిలో గోడ పత్రిక ఆవిష్కరించారు. నియోజకవర్గంలోని నిరుద్యోగులు, యువతి యువకులు ఉద్యోగం కోసం ప్రిపేర్ అవుతున్న వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగం పేరిగిపోతుందని, ఉద్యోగాలు లేక యువకులు కూలీ పనులు చేసుకుంటూ బతుకుతున్నారని అన్నారు. బహూజన సమాజ్ పార్టీ చదువుకి ప్రాధాన్యత ఇస్తుందని, రాజ్యంలో ప్రజలు సంతోషముతో, అత్యుత్తమ ప్రమాణాలతో జీవితం గడుపుతున్నారని, నియోజకవర్గంలోని యువతి,యువకులు ఈ గోప్ప అవకాశాన్ని వినియోగించుకోవాలని ఈ సదస్సులో పాల్గొన్నివిజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కాంతారావు, రామస్వామి, లోకేష్, తులసమ్మ, నరేష్, సోను, కిరన్ పాల్గొన్నారు.

# ఆసరా లబ్ధిదారులకు ఊరట కలిగిస్తున్న ఆగస్టు 15

### క్రొత్త ఫించన్‌లకు బార్‌కోడ్ ఐడిలు

### 46 లక్షల మందికి ఆసరాలు?

*దమ్మపేట రూరల్, ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న సరిక్రొత్త నిర్ణయంతో ఆసరా లబ్ధిదారులకు ఆగష్టు 15 కొంతమేరకు ఊరట కలిగిస్తుంది. స్వతంత్ర్య భారత వజ్రోత్సవాల సంబరాలను పురస్కరించుకొని రాష్ట్రంలో మరో 10 లక్షల మందికి ఆసరా ఫించన్‌లు మంజూరు చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ గత నాలుగు రోజులక్రితం ఏర్పాటు చేసిన కేబినేట్ సమావేశంలో నిర్ణయం తీసుకున్నట్లు వివిద వార్తా కథనాలు ప్రచురితం కావడంతో స్థానికులలో ఉత్సాహం ఉరకలు పెడుతుంది. ఎప్పుడు ఆగష్టు 15 వస్తుందా...? ఎప్పుడు ఫించన్ ల కోసం ధరఖాస్తు చేసుకోమని ప్రకటిస్తారా...? అని ఆసరా పథకానికి అర్హులైన వారిలో ఉత్కంఠ నెలకొంది. ఐతే రాష్ట్రంలో ఇప్పటి వరకు 35.95 లక్షల మంది అసరా లబ్ధిదారులు ఉండగా , క్రొత్తగా మంజూరు



చేయనున్న 10 లక్షల మందితో కలిపి షుమారుగా 46 లక్షల మందికి ఈ పధకం చేరువలో ఉన్నట్లు సమాచారం. ఈ విషయాన్ని ఇటీవల జరిగిన కేబినేట్ లో స్వయంగా ముఖ్యమంత్రి ప్రకటించిన సంగతి పాఠకులకు తెలిసిందే.

***ఆగష్ట్ 15 నుండి క్రొత్త ఐడి కార్డులు ....?***

ఆసరా ఫించన్‌లు పొందే లబ్ధిదారులకు ఈ నెల 15వ తేదీనుండి బార్ కోడ్ తో కూడిన గుర్తింపు కార్డులు స్థానిక ప్రజా ప్రతినిధుల చేతులమీదుగా అందజేయనున్నట్లు సమాచారం.ఈ మేరకు నమూనా గుర్తింపు కార్డులను కూడా ఇప్పటికే విడుదల చేశారు. ఇప్పటి వరకు ఆసరా ఫించన్లకు షుమారుగా 800 కోట్ల వరకు ఖర్చు అవుతుందని, క్రొత్త వాటితో కలిపితే షుమారుగా 1000 కోట్ల వరకు బడ్జెట్ అవసరం కానున్నట్లు సమాచారం. దేశంలో ఇప్పటి వరకు మిగతా ఏ రాష్ట్రంలో లేని విధంగా ఆసరా పథకం అమలు చేస్తున్న ముఖ్యమంత్రిని పలువురు లబ్ధిదారులు అభినందిస్తున్నారు.

***57 సంవత్సరాలకే ఆసరా. .? :***

వీటితో పాటుగా క్రొత్తగా అందజేయనున్న 10 లక్షల ఆసరా ఫించన్‌లలో వృద్ధాప్య ఫించన్ పొందేందుకు 57 సంవత్సరాల పరిమితి వయస్సుకు సడలిస్తూ రాష్ట్ర ప్రభుత్వం చేసిన ప్రకటనపట్ల వృద్ధులు చాలా సంతోసం వ్యక్తం చేస్తున్నారు. వజ్రాత్సోవాలలో సంబందిత వృద్ధులకు కూడా ఫించన్‌లు వస్తాయని ఎదురుచూస్తున్నారు. ఇప్పటి వరకు ధరఖాస్తు చేసుకున్న వారికే ఈ పధకం అమలు లో ఉంటుందా...? లేక ఇకపై ధరఖాస్తు చేసుకోబోయే వారికి అమలులోకి వస్తుందా...? అనే అసందేహాలు, ఆసక్తి లబ్ధిదారుల్లో చోటుచేసుకుంది. ఏది ఏమైనప్పటికి వజ్రాత్సోవ సంబరాలు ఒక క్రొత్త ఆశను ఆసరా ఫించన్ దారులకు ఉత్కంఠను కలిగిస్తుందనడంలో సందేహం లేదు.

# ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు

*దమ్మపేట, ఆగస్టు 12 ప్రభాతవార్త*

శ్రావణ పౌర్ణమి పురస్కరించుకొని రక్షాభందన్ వేడుకలు శుక్రవారం దమ్మపేట మండల వ్యాప్తంగా అన్నా-చెల్లెళ్ళు, అక్కా-తముళ్ళు ఘనంగా జరుపుకున్నారు. సోదర, సోదరీమణుల అప్యాయతలకు చిరనామాగా నిలిచే రాఖీలను సోదరుల చేతికి కట్టి శుభాకాంక్షలు తెలుపుకొని మిఠాయిలు తినిపించుకున్నారు. దూర ప్రాంతాల నుండి వచ్చి రాఖీలు కట్టడంతో పలు ఇళ్ళల్లో పండుగ వాతావరణం నెలకొంది. కాగా కొన్నిచోట్ల



రాఖీలకు బహుమతిగా పలు వస్తువులు పరస్పరం అందించుకోవడం నేపధ్యంలో దమ్మపేట వ్యాప్తంగా పండుగ వాతావరణం నెలకొంది. అశ్వారావుపేట నియోజకవర్గ



శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరావుకు ఆమె సోదరి తాటి సుదర్శనమ్మ తాటిసుబ్బన్నగూడెంలో రాఖీ కట్టి మిఠాయి తినిపించారు.

# గాయత్రీ ఆలయంలో అంతరాలయ దర్శనం

*దమ్మపేట, ఆగష్టు 12 ప్రభాతవార్త:*

మండల కేంద్రం దమ్మపేటలో గల శ్రీ గాయత్రీ ఆశ్రమంలో ఉన్నటువంటి గాయత్రీమాత ఆలయంలో శ్రావణ పౌర్ణమి పురస్కరించుకొని భక్తులకు శుక్రవారం అంతరాలయ దర్శనం కల్పించారు. ఆశ్రమ వ్యవస్థాపకులు ప్రేమ్‌సుస్థిర మూర్తీజి ఆధ్వర్యంలో అమ్మవారికి విశేష పూజా కార్యక్రమాలు, కుంకుమ పూజలు, అలంకరణలు చేశారు. భక్తులకు అంతరాలయ దర్శనం కల్పించగా పలువురు అమ్మవారిని దర్శించుకొని





పూజలు జరిపారు. అన్నదానం నిర్వహించగా ప్రసాదాలను స్వీకరించారు.

# పేటలో రక్షా బంధన్ సందడి-ఆలయాల్లో ప్రత్యేక పూజలు

*అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త*

అన్నాచెలె ల్లెళ్ళ ఆప్యాయ అనురాగాలకు ప్రతీకగా నిలిచే రాఖీ పౌర్ణమి వేడుకలు అశ్వారావుపేట మండల వ్యాప్తంగా శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. రాఖీ పౌర్ణమి పురస్కరించుకొని ఉదయం నుండి పలు ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సుదూర ప్రాంతాల నుండి సోదరులకు రాఖీలను కట్టేందుకు ఒకరోజు ముందుగానే వచ్చి రాఖీలు కట్టి మిఠాయిలు తినిపించుకున్నారు. పెద్ద వారు చిన్నవారిని ఆశీర్వదించారు. ఈ నేపధ్యంలో పట్టణంలోని సందడి వాతావరణం నెలకొంది. మిఠాయి దుకాణ యజమానులు ప్రత్యేక కౌంటర్‌లను ఏర్పాటు చేసి అమ్మకాలు జరిపారు. పిల్లలు, పెద్దలు అనే తేడాలు లేకుండా అన న్నయ్యలకు



చెల్లెల్లు, తమ్ముళ్ళకు అక్కలు రాఖీలు కట్టి తమ ఆప్యాయ అనురాగాలను చాటుకున్నారు. పట్టణానికి చెందిన దివ్యాంగు రాలు సోదరి దుర్గ పలువురికి రాఖీలు కట్టింది.

### కెసిఆర్ చిత్రానికి రాఖీలు కట్టిన మహిళలు

*అశ్వారావుపేట అర్బన్, ప్రభాతవార్త:*

మండల పరిధిలోని మల్లాయిగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని దిబ్బగూడెం గ్రామంలో కెసిఆర్ చిత్రానికి రాఖీలు కట్టారు. సర్పంచ్



నారం రాజశేఖర్ ఆధ్వర్యంలో శుక్రవారం కెసిఆర్ చిత్రానికి రాఖీలు కట్టించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మహిళ సంక్షేమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తుందని, మహిళలకు అన్ని రంగాల్లో అండగా ప్రభుత్వం నిలుస్తొందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెరాస నాయకులు, కార్యకర్తలు, గ్రామ




## యంపిడివో కార్యాలయంలో రాఖీల సందడి



*దమ్మపేట రూరల్ ,ఆగష్టు12 ప్రభాతవార్త :*

స్థానిక మండల కార్యాలయంలో అధికారులు, ప్రజా ప్రతినిధులకు ఆడపడుచులు రాఖీలు కట్టి అన్నా చెల్లెళ్ళ అనుబంధానికి ప్రతీకగా నిలిచారు. శుక్రవారం రాఖీ పూర్ణమి కావడంతో రక్షాబంధన్ సంబురాలను అధికారులు అంబరాన్ని అంటేలా నిర్వహించారు. పంచాయితీల మహిళా సర్పంచ్‌లు, అంగన్‌వాడీ టీచర్స్, ఆశా వర్కర్స్, వివిద కార్యాలయాలలో విధులు నిర్వహించే మహిళా ఉద్యోగులు తమ రాఖీలను వరుసగా జడ్పటిసి పైడి వెంకటేశ్వరరావు , యంపిపి సోయం ప్రసాద్, వైస్ యంపిపి దారా మల్లికార్జునరావు, యంపిడివో చంద్రశేఖర్, యంపివో పసుపులేటి కృష్ణ, ఇతర ఉద్యోగుల కుడిచేతికి కట్టి తమ అన్నాచెల్లెళ్ళ అనుబంధాన్ని చాటుకున్నారు. ఆపద సమయాలో ఉద్యోగరీత్యా, ప్రజా ప్రతినిధులకు పదవి రీత్యా ఎల్లప్పుడూ సహకరించే పైడన్న (పైడి వెంకటేశ్వరరావు) పట్ల మండలంలోని అధికారులు ప్రేమానురాగాలు పంచడం సంతోషంగా ఉందని పలువురు మహిళా సర్పంచ్‌లు తెలిపారు.

## జగ్గారం లో జెండాలు పంపిణీ



*దమ్మపేట రూరల్ ,ఆగష్టు12 ప్రభాతవార్త :*

గిరిజన గ్రామాలలో సైతం భారత స్వాతంత్ర్య వజ్రాత్సోవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగానే శుక్రవారం మండలం లోని జగ్గారం పంచాయితీలోసర్పంచ్ శ్రీనివాసరావు జాతీయ జెండాలు పంపిణీ చేశారు.ప్రతి ఇంటికి పై భాగంలో జాతీయ జెండాను కట్టిస్తున్నారు. వాడవాడల్లో మువ్వన్నెల జెండా రెపరెపలాడుతూ వీధులన్నీ వర్ణణాతీతంగా మారాయి. గ్రామాలలో ఈ విధానం రావడం ఇదే మొదటిసారి కావడంతో పల్లె ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. జెండా కట్టే సమయంలో 'భారత్ మాతాకి జై ' అంటూ నినాదాలు చేస్తుండటంతో అందరిలో ఆనందం వ్యక్తం అవుతోందన్నారు. కార్యక్రమంలో యంపిటిసి, వార్డు సభ్యులు, కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్‌ఫెడ్ చైర్మన్ పదవీకాలం పొడిగింపుపై హర్షం

*దమ్మపేట, ఆగష్టు 12 ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర ఆయిల్‌ఫెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణరెడ్డి పదవీకాలం పొడిగించడంపై అప్పారావుపేట పామాయిల్ కర్మాగార సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ రాష్ట్ర ఆయిల్‌ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్‌గా ఉన్న రామకృష్ణరెడ్డిని మరో 2 సంవత్సరాల పాటు చైర్మన్‌గా పదవీకాలం పొడిగిస్తూ జీవో కాపీని అందజేశారు. రెండేళ్ళు పెంచిన నేపధ్యంలో కంచర్ల రామకృష్ణరెడ్డి సిఎంకు కృతజ్ఞతలు తెలుపగా మంత్రి జగదీష్‌రెడ్డి, ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్, ఆయిల్‌ఫెడ్ సిబ్బంది అభినందనలు తెలిపారు.



# ఐఎన్‌టియుసి ఆఫీస్ బేరర్ల జాబితాను డిసిఎంకు అందజేత

కారేపల్లి, ఆగస్టు 12, ప్రభాతవార్త
విశాఖ పట్టం స్టీలు ప్లాంటు అనుబంధ సంస్థ మాదారం డోలమైట్ మైన్‌లో ఐఎన్‌టియుసి కార్మిక సంఘానికి సంబంధించి ఆఫీస్ బేరర్ల జాబితాను శుక్రవారం మైన్ డిజిఎం శివకుమార్‌కు అందజేసారు. కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సంఘం తరుపున ఏర్పాటుచేసిన కమిటి జాబితాను సమర్పించినట్లు ఆ సంఘ నాయకులు శ్రీరాములు తెలిపారు. ఐఎన్‌టియుసి నూతన కమిటి గౌరవాధ్యక్షులుగా డి వెంకటేశ్వర్లు, చీఫ్ అద్వయిజర్‌గా తాతా



నారాయణ, అధ్యక్షుడిగా డి సదానందం, వైస్ ప్రెసిడెంటుగా హన్మంతరావు, వి నాన్యా, వర్కింగ్ ప్రెసిడెంటుగా బి సుందర్‌నాయక్, అడిషనల్ వర్కింగ్ ప్రెసిడెంటుగా ఎన్ సత్యనారాయణ, జనరల్ సెక్రటరీగా శ్రీరాములు, జాయింట్ సెక్రటరీగా జె వెంకటేశ్వర్లు, అదనపు కార్యదర్శిగా పర్సా, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా బి రమేష్, ఎన్ శ్రీనివాసరావు, కోశాధికారిగా రషీద్, చెల్లప్పన్, జి వెంకటేశ్వర్లు .ఇసి సభ్యులుగా బి లక్కు, రామకోటి, వి హన్మంతరావు, పి సత్యనారాయణ, జె అనసూయలను ఎన్నుకున్నట్లు చెప్పారు. కార్మికుల పెండింగ్ సమస్యలను పరిష్కరించటంతోపాటు మౌలిక సదుపాయాలను కార్మికులకు ఇబ్బందులు లేకుండా యాజమాన్యం కల్పించాలని డిజిఎంను కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ నేతలు పాల్గొన్నారు

## మున్సిపల్ చైర్మన్‌కు రాఖీ కట్టిన విద్యార్థులు



వైరా,ఆగస్ట్12,ప్రభాతవార్త:
యావత్ భారతదేశం ఎంతో ప్రేమ అనురాగాలతో జరుపుకుంటున్న రక్షాబంధన కార్యక్రమంలో భాగంగా వైరా పట్టణంలోని గురుకుల పాఠశాల నందు ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్షాబంధన్ కార్యక్రమంలో వైరా మున్సిపాలిటీ చైర్మన్ సూతకాని జైపాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అక్కడున్న చిన్నారులు, బాలబాలికలు, ఉపాధ్యాయులు వారికి రాఖీ కట్టడం జరిగింది. ఈ సందర్భంగా వారందరికీ రక్షాబంధన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైరా మార్కెట్ చైర్మన్ బిడికె.రతనమ్, కమీషనర్ వెంకటపతిరాజు, వైరా ఎంపిపి వేల్పుల పావని, జెడ్పిటిసి నంబూరి కనకదురనగ, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు మిట్టపల్లి నాగేశ్వరరావు, పట్టణ అధ్యక్షులు దార్న రాజశేఖర్, కోదండ రామాలయం చైర్మన్ పోటా శ్రీనివాసరావు, పట్టణ నాయకులు మోటపోతుల సురేష్, జీవన్, పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పిరమిడ్ ధ్యాన కేంద్రానికి శంకుస్థాపన



వైరా,ఆగస్ట్12,ప్రభాతవార్త:
మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డులో పామాయిల్ తోట దగ్గర పిరమిడ్ ధ్యాన కేంద్రంను శుక్రవారం పిరమిడ్ నిర్మాణానికి ఢిల్లీకి చెందిన నాదెండ్ల దీప్తి పిరమిడ్ భక్తుల మధ్య ఘనంగా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎవరికి వారు తెలుసుకోవడం లోక కళ్యాణం అని, ఎవరి జీవితాన్ని వాళ్ళు సవ్య దిశలో జీవించడం అలవరచుకోవాలని, నేర్చుకోవాలని అన్నారు. మానవ సహజ తత్వమైన ప్రేమ కరుణతో ప్రతిక్షణం ఆత్మస్థితిలో జరిపించాలని, మనిషికి నెగిటివ్ ఆలోచనలు రాకుండా తమకు తాము ఎలా తెలుసుకోవాలో అనేది ఇవన్నీ



ధ్యానం వలన మాత్రమే సాధ్యమవుతుందని అన్నారు. ప్రతిఒక్కరూ కూడా పరమ ధ్యానిగా మారాలని, భయాంద ళనతో కాకుండా పరమాను స్థితిలో ప్రతిక్షణం జీవించగలు గుతారని అనానరరు. ప్రతి ఒక్కరూ ధ్యానిగా, శాఖాహారిగా మారాలని, దాని ద్వారా మన భూమి స్వర్గధామం అవుతుందని అన్నారు. పిరమిడ్ కేంద్రంలో అందరిని తమకు తాము ఎలా ఉండాలో ఎలా జీవించాలో మంచి నడవడితో ఎలా ఉండాలో ధ్యానంతో నేర్పుతామని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో పిరమిడ్ ధ్యాన భక్తులు పాల్గొన్నారు.

## మోహన్‌నాయక్ పుట్టిన రోజు వేడుకలు

కారేపల్లి, ఆగస్టు 12, ప్రభాతవార్త
బిజెవైఎం రాష్ట్ర ప్రచారకన్వీనర్ ఖమ్మం జిల్లా ఇంచార్జి కె మోహన్‌నాయక్ పుట్టినరోజు వేడుకలు శుక్రవారం కారేపల్లిలో మండల బిజెపి ఆధ్వర్యంలో నిర్వహించారు కేక్ కట్ చేసి బాణాసంచా కాల్చి నాయకులు వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు దనసరి శ్రీనివాస్, ప్రధానకార్యదర్శి మేకల మల్లేష్, జిల్లా అధికార ప్రతినిధి కల్తి రాంప్రసాద్, మండల అధ్యక్షులు మెరుగు శ్రీను, ఉపాధ్యక్షులు చిరునోముల రామారావు, బి దిలీప్‌కుమార్, సూరపాక జ్యోతి, తురక నారాయణ, బూక్యా సుజాత, తురక అనిల్, ఈసం భాస్కర్, వరప్రసాద్ పాల్గొన్నారు.

## రక్తదానం చేయండి-ఆరోగ్యంగా ఉండండి

వైరా,ఆగస్ట్12,ప్రభాతవార్త: డివిజన్ నోడల్ అధికారి డాక్టర్ కోటిరత్నం



ఆధ్వర్యంలో వైరా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వా తంత్ర వజ్రో త్సవాల్లో భా గంగా ఈ నెల17న రక్తదాన శిబిరం కలదని, కావున ఈ రక్తదాన శిబిరం విజయవంతం చేయుటకు మున్సిపాల్ చైర్మన్, వైస్ చైర్మన్, మున్సిపాల్ కమీషనర్, వాలంటరీ ఆర్గనైజేషన్ మెంబర్స్ సహకారంతో గ్రామ పరిధిలోని 18-45 సంవత్సరాల యువతను రక్తదానానికి మోటివేషన్ చేసి నెగిటివ్ రక్తగ్రూపు ఉన్నవారిని గుర్తించి మున్సిపాలిటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం విజయవంతం చేయుటకు సహకారం అందిఇంచాలని వైరా వైద్యాధికారి డాక్టర్ నాగరాజు కోరారు. ఎవరైనా రక్తదానం చేయవచ్చని, సేకరించిన రక్తాన్ని ఖమ్మం ప్రభుత్వ హాస్పిటల్‌లో ఉన్న బ్లడ్ బ్యాంకు వారు సేకరించి పేదలకు ఉచితంగా అందిస్తారని అన్నారు. తెలంగాణ రెడ్‌క్రాస్ సొసైటీ అనే అప్లికేషన్ డౌన్‌లోడ్ చేసుకొని పేరు నమోదు చేసుకోవాలని సూచించారు. వివరాలకు వైరా ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యసిబ్బంది డిఈవో గోపాలకృష్ణ, నెంబర్ 9618855299ను సంప్రదించి పేరు నమోదు చేసుకోవవాలని వైద్యాధికారి నాగరాజు కోరారు.

## ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు



వైరా,ఆగస్ట్12,ప్రభాతవార్త:
అన్న చెల్లెళ్ళ, అక్క తమ్ముళ్ళ అనుబంధానికి ప్రతీకైన రాఖీ రాక్షబంధన్ రాఖీ పౌర్ణమిని పురస్కరించిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అన్నలకు, తమ్ముళ్ళకు అక్కలు, చెల్లెలు రాఖీలు కట్టి మిఠాయిలు తినిపించి ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.వైరాలో పెద్ద ఎత్తున మహిళలు తరలివచ్చి తమ అభిమానంతో తమ్ముళ్ళకు రాఖీ కట్టి ప్రేమను చాటుకున్నారు. రాఖీ పౌర్ణమి ఘనంగా జరుపుకున్నారు. అన్నకు గాని, తమ్ముడు గాని ప్రేమ సూచికంగా సోదరి కట్టే రాఖీ అనురాగాలకు ప్రతీక అని మహిళలు రాఖీ పండుగను ఘనంగా వాడవాడలా జరుపుకున్నారు.




## సిఎం చిత్రపటానికి రాఖీలు



కారేపల్లి, ఆగస్టు 12, ప్రభాతవార్త
రక్షాబంధన్ సందర్భంగా తెరాస పార్టీ వర్కింగ్ ప్రెసిడెంటు, ఐటి శాఖా మంత్రి కెటిఆర్ పిలుపు మేరకు వైరా శాసనసభ్యులు లావుడ్యా రాములునాయక్ ఆదేశానుసారం మండల పార్టీ కారేపల్లి కార్యాలయంలో శుక్రవారం మహిళా ప్రజాప్రతినిదులు సర్పంచ్‌లు నాయకులు ముఖ్యమంత్రి కెసిఆర్ చిత్రపటానికి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 8 ఏళ్ల తెరాస పాలనలో ఎన్నో సంక్షేమ పథకాలను అమలుచేస్తూ దేశానికే మార్గదర్శకులైన సిఎం కెసిఆర్ పాలనపట్ల హర్షం వ్యక్తం చేసారు మరిన్ని కార్యక్రమాలను అమలుచేస్తూ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణ దిశలో మార్పులు తీసుకవస్తున్న కెసిఆర్‌కు ప్రజలు మరో అవకాశం కల్పించాలని కోరారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ మహిళా అధ్యక్షురాలు బానోతు పద్మావతి, తోటకూరి శోభారాణి, ఉపాధ్యక్షురాలు పప్పుల నిర్మల, అప్పాయిగూడెం సర్పంచ్ అజ్మీర అరుణ, మండల పార్టీ అధ్యక్షులు తోటకూరి రాంబాబు, ప్రదాన కార్యదర్శి అజ్మీర వీరన్న, సీనియర్ నాయకులు అడ్డగోడ అయిలయ్య, బిసి అనుబంధ సంఘ అధ్యక్షులు పిల్లి వెంకటేశ్వర్లు, జామ్లా నాయక్ పాల్గొన్నారు.

## గ్రామాలలో రక్షాబంధన్ సందడి



కారేపల్లి, ఆగస్టు 12, ప్రభాతవార్త
అన్నాచెల్లెళ్ల ఆప్యాయత అనుబందాన్ని తెలియజేసే రక్షాబంధన్ పండుగను శుక్రవారం సింగరేణి మండలంలో ఘనంగా జరుపుకున్నారు ప్రధానంగా గ్రామాలలో అన్నాచెల్లెళ్ల అనుబంధాన్ని ప్రతిబింబించే విధంగా సాంప్రదాయసిద్ధంగా మంగళహారతులు ఇవ్వటంతోపాటు చేతులకు రాఖీలు కట్టించుకుని తమ బంధాలను చాటుకున్నారు. కారేపల్లిలో రాఖీ దుకాణాలతో సందడి నెలకొంది ఇతర ప్రాంతాల నుండి తమ సోదరులకు రాఖీలు కట్టేందుకు మహిళలు భారీ సంఖ్యలో తరలివచ్చారు.

## రజకులపై వివక్షత చూపుతున్న ప్రభుత్వాలు

కారేపల్లి, ఆగస్టు 12, ప్రభాతవార్త



75 ఏళ్ల స్వాతంత్ర్యం లభించినా పాలకుల వివక్షతో రజకుల జీవన విధానంలో ఎలాంటి మార్పు రాలేదని వైరా నియోజకవర్గ ఇంచార్జి రేగళ్ల మంగయ్య విమర్శించారు జిల్లా మహాసభల ప్రచార కార్యక్ర మంలో శుక్రవారం కారేపల్లి క్రాస్‌రోడ్, విశ్వనాథపల్లి, కారేపల్లిలో ఆయన ప్రచారం నిర్వహించారు రజకుల అభివృద్ధి కోసం పాలకులు ఇచ్చిన ఏ ఒక్క వాగ్దానం అమలు కాకపోవడం విచారకరమన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి, విద్యాసంస్థల్లో దోబీ కాంట్రాక్టులను వృత్తిదారులకే ఇప్పించాలన్నారు ఈ కార ్యక్రమంలో కె ఉపేందర్, దాసరి వెంకటేశ్వర్లు, ఎం వీరన్న, లాలయ్య, వి సీతారాములు, ఎదారి వెంకన్న, భారతలక్ష్మీ, యాలాద్రి

తోపుదు బండి ఫౌండేషన్ ఆధ్వర్యంలో...

# నిరుపేద విద్యార్థినిలకు సైకిళ్ల పంపిణీ

## వజ్రోత్సవాలను విజయవంతం చేయండి



*కల్లూరు, ఆగస్టు 12, ప్రభాతవార్త*

కల్లూరు ప్రభుత్వ బాలికల, బాలికోన్నత పాఠశాల (గర్ల్స్ హైస్కూల్)లో తోపుదుబండి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సైకిల్స్ పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య హాజరై అర్హులైన 20 మంది నిరుపేద విద్యార్థినీలకు సైకిళ్ళను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సండ్ర మాట్లాడుతూ తోపుదుబండి స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా అనేక గ్రామాల్లో సేవ చేస్తూ, కరోనా లాంటి విపత్కర పరిస్థితుల్లో కూడా అనేక రకాల సేవలు అందించారని, అలాగే విద్యార్థుల చదువులకు ఉపయోగపడే విధంగా స్మార్ట్ ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు, స్టడీ బుక్స్, సైకిళ్ళు వంటి ఉపయోగకర కార్యక్రమాలు తీసుకుంటూ అందరికి ఆదర్శంగా నిలుస్తున్నారని వారి సేవలను కొనియాడుతూ తోపుదుబండి ఫౌండేషన్ సాధిఖ్ అలికు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

***వజ్రోత్సవాలు ఘనంగా జరుపుకోవాలి... ఎమ్మెల్యే సండ్ర..***

స్వాతంత్ర్యం సిద్ధించి 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాలు ఘనంగా జరుపుకోవాలని ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు జరిగే అన్ని కార్యక్రమాల్లో ప్రజలు అందరూ సమిష్టిగా పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే సండ్ర పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో చేనేత కార్మికుల చేత తయారు చేయించిన 1.20 కోట్ల జాతీయ జెండాలు తెలంగాణ ప్రభుత్వం ఇంటింటికి ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బీరవల్లి రఘు, జట్పీటీసీ కట్టా అజయ్‌కుమార్, టీఆర్ఎస్ మండల అధ్యక్షులు పాలెపు రామారావు, రై.స.స. ప్రతినిధులు డాక్టర్ లక్కినేని రఘు, పసుమర్తి చంద్రరావు, ఎఎంసి వైస్ చైర్మన్ కాటంనేని వెంకటేశ్వరరావు, డీసీసీబీ డైరెక్టర్ బోబోలు లక్ష్మణరావు, జట్పీ మండల కోఆప్షన్ సభ్యులు ఎండి. ఇస్మాయిల్, కప్లి, మండల యూత్ అధ్యక్షులు పెడకంటి రామకృష్ణ, టీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కొరకొప్పు ప్రసాద్, రైతు సంఘం మండల అధ్యక్షులు కర్నాటి జయబాబురెడ్డి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ఉబ్బన వెంకటరత్నం, బొక్కా వెంకటేశ్వర్లు, మేకల కృష్ణ, ఎఎంసి డైరెక్టర్ కట్టా ఆర్వప్ప, సర్పంచ్‌లు కళ్యాణపు కొండలరావు, గంగవరపు శ్రీనివాసరావు, సింగిశాల ప్రసాద్, నందిగం ప్రసాద్, కాస్తాల రాజేంద్రప్రసాద్, నామ వెంకటేశ్వరరావు, మోదుగు వీరయ్య, తడికమళ్ళ సామేలు, మోదుగు సుబ్బారావు, నాయకులు భైర్ల కాంతారావు, నీలాద్రి డైరెక్టర్ బాణోత్ బాలు, పసునూరి శ్రీనివాసరావు, పాలడుగు శంకర్‌రావు, చారుగుండ్ల సందీప్, నాయకులు అజ్మీరా జమలయ్య, కొత్తపల్లి వెంకటేశ్వర్లు, సోషల్ మీడియా ప్రతినిధులు సిహెచ్. కిరణ్, ఏనుగుల అంజి, ఇర్ఫాన్, ఖమ్మంపాటి రమేష్, బీరవల్లి పురుషోత్తం, పైళ్ళ రాధాకృష్ణ, జానీ, శ్రీరంగం, ఇనపనూరి మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# అగ్నిపథ్ పథకంలో కాంట్రాక్ట్ సిస్టం ఎత్తివేయాలి

*పెనుబల్లి, ఆగస్టు 12, ప్రభాతవార్త*

వామపక్షాల పిలుపులో భాగంగా శుక్రవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం నందు అగ్నిపథ్ పథకాన్ని వ్యతిరేకిస్తూ ధర్నా చేశారు. అనంతరం తహశీల్దార్ రమాదేవికి వినతిపత్రం అందజేశారు. అనంతరం సిపిఐ (ఎంఎల్) ప్రజాపంథా మండల కార్యదర్శి బీరెల్లి లాజర్ అధ్యక్షతన జరిగిన సభలో సిపిఎం ఖమ్మం జిల్లా కమిటి సభ్యులు చలమాల విఠల్‌రావు మాట్లాడుతూ ఆర్మీలో సెలెక్ట్ అయి దేశ సేవ చేయాలని, ఈ దేశంలో పుట్టినందుకు మాతృభూమి ఋణం తీర్చుకోవాలని, కష్టాలు భరించి, దేశ సరిహద్దుల్లో



కాపలదారులుగా రేయి, పగలు మంచుకొండల్లో, గడ్డకట్టిన చలిలో, వర్షంలో దేశాన్ని కాపాడే ఆర్మీని కేవలం నాలుగు సంవత్సరాలకు రిటైర్ కావాలని ప్రభుత్వం ప్రకటించడం చాలా విచారకరమని అన్నారు. దేశ రక్షణ కోసం ప్రాణ త్యాగం చేయడానికి సిద్ధమై ఆర్మీలో చేరుతున్న యువకులను, దేశ ప్రజలను బిజెపి ప్రభుత్వం వంచనకు గురిచేస్తుందన్నారు. విద్యార్థులపై అక్రమంగా పెట్టిన కేసులను తక్షణం ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు, ఏఐకెఎస్ జిల్లా కమిటి సభ్యులు కట్ల ప్రసాద్, సిపిఐ మండల నాయకులు సడియం నాగేశ్వరరావు, రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు నల్లమల్ల అరుణ్ ప్రతాప్, ఎంఎల్ ప్రజాపంథ నాయకులు కె. భోమయ్య, కె. రాజు తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీ స్త్రీలకు వైద్య శిబిరం

*కల్లూరు, ఆగస్టు 12, ప్రభాతవార్త*

కల్లూరు మండల పరిధిలోని చెన్నూరు ప్రభుత్వ ఆసుపత్రిలో పల్లె దవఖానా వైద్యులు సాకేత్ గర్భిణీ స్త్రీలకు వైద్య శిబిరం నిర్వహించారు. గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారమైన ఆహారం తీసుకోవాలని, ప్రభుత్వ ఆసుపత్రిలోనే సాధారణ కాన్పులు చేయించుకోవాలని, ఆకుకూరలు, పండ్లు, పెరుగు ప్రతిరోజు మనం తీసుకునే ఆహారంతో పాటు తీసుకోవాలని, తరచూ మంచినీరు తాగుతూ ఉండాలని, స్త్రీలు ప్రతి రోజు పగటిపూట మాత్రం విశ్రాంతి తీసుకోవాలని కోరారు. ప్రతి వారం ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం సలహాలు, సూచనలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్యులతో పాటు పర్యవేక్షకులు శ్రీకర్, కమలమ్మ, స్టాఫ్ నర్స్‌లు



సౌజన్య, చంద్ర లీల, ఎఎన్ఎం, కుమారి, ఆశాలు, సిబ్బంది పాల్గొన్నారు.

# అన్నా చెల్లెళ్లు, అక్కా తమ్ముళ్ల ప్రేమకు ప్రతీక 'రాఖీ'

*సత్తుపల్లి, ఆగస్టు 12, ప్రభాతవార్త:*

అన్నా చెల్లెళ్లు, అక్కా, తమ్ముళ్ల మధ్య ప్రేమకు ప్రతీక రాఖీ పండుగ అని త్రివేణి టాలెంట్ స్కూల్ ప్రిన్సిపల్ మిరియాల వేణు గోపాల్ అన్నారు. శుక్రవారం గుడిపాడు రోడ్డులోగల త్రివేణి పాఠశాలలో రాఖీ పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ వేణుగోపాల్ పాల్గొని మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే సోదర భావాన్ని, బాధ్యతలను విద్యార్థులకు అర్థమయ్యేలా తెలియజేస్తూ రాఖీ పండుగ విశిష్టతను విద్యార్థినీ, విద్యార్థులకు వివరించారు.



ఈ సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులు రాఖీలు కట్టుకొని శుభాకాంక్షలు తెలుపుతూ సందడి చేయడంతో పాఠశాలలో పండుగ వాతావరణం నెలకొంది.

పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి, సీఆర్ఓ మురళీ కృష్ణలు రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్‌ప్రిన్సిపల్ పద్మ, ఇంచార్జి వంశీ, ఉదయలక్ష్మి, రోహిణి, మోహన, సబీర, పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.




## తండ్రికి తగ్గ తనయ తేజస్విని



*కల్లూరు, ఆగస్టు 12, ప్రభాతవార్త*

శుక్రవారం విడుదలైన ఎంబీబీఎస్ పరీక్షా ఫలితాలలో కల్లూరు మండల వాసి, ఖమ్మం జిల్లా ప్రముఖ వైద్యులు వేము గంగరాజు కుమార్తె తేజస్విని ఉత్తమ ఫలితాలు సాధించి తండ్రికి తగ్గ తనయగా పేరు తెచ్చు కున్నారు. ఈ సందర్భంగా జిల్లా, మండల, గ్రామ స్థాయి ప్రజలు తేజస్వినిని, వైద్యులు వేము గంగరాజుని శుభకాంక్షలు తెలిపారు.

## లావు యూరియా లేక రైతుల తీవ్ర ఇబ్బందులు



*కల్లూరు, ఆగస్టు 12, ప్రభాతవార్త*

కల్లూరు మండలంలోని ఎరువుల దుకాణాల్లో లావు యూరియా లభించక రైతులు ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారు. వరి నాట్లు వేసి సుమారు రెండు నెలలు కావస్తున్నా రెండవ దఫా ఎరువుల వాడకంలో యూరియా, ఫెర్టిలైజర్ కలిపి చల్లుట ద్వారా వరి దుబ్బు, నత్రజని శాతం ఉండటం వలన మరీ ఎక్కువగా పెరుగుతుందని రైతులు నానా ఇబ్బందులకు గురవుతున్నారు. మొదట్లోనే ఎరువుల కొరత వలన ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిపై రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం వెంటనే లావు యూరియాను విడుదల చేయాలని రైతులు జొన్న నర్సయ్య, తండు సైదులు, జక్కు వీరబాబు, వెంకటేశ్వరరావు, శివాజీ, లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు



*కల్లూరు, ఆగస్టు 12, ప్రభాతవార్త*

రాఖీ పౌర్ణమి వేడుకలను శుక్రవారం కల్లూరు మండలంలో ఘనంగా జరుపుకున్నారు. అన్నా చెల్లెళ్ళ బంధానికి ప్రతీక అయిన రాఖీ పండుగను సోదరీ మణులు వారి సోదరులకు రాఖీలు కట్టి, స్వీట్లు తినిపించుకుని రాఖీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా గ్రామాల్లోని రాఖీ దుకాణాలు, స్వీట్ల దుకాణాలు క్రిక్కిరిసాయి. గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది. పుల్లయ్య బంజర్ గ్రామంలో జరిగిన కార్యక్రమంలో కటికి వేదామ్స్ శివక్ సాయి కుమార్, మోహన్ కృష్ణ, యోగానంద సాయి, బందెల ఝాన్సీ లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య వజ్రోత్సవాలను విజయవంతం చేయాలి

## -మిట్టపల్లిలో సిసి కెమెరాలు ప్రారంభించిన ఏసిపి రహమాన్





**తల్లాడ, ఆగస్టు 12, ప్రభాతవార్త**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న స్వాతంత్ర్య 75వ వజ్రోత్సవాలను జయప్రదం చేయాలని వైరా ఏసిపి రెహమాన్ పిలుపునిచ్చారు శుక్రవారం తల్లాడ మండలంలోని పాత మిట్టపల్లిలో సర్పంచ్ మాగం కృష్ణయ్య, గ్రామ నాయకులు పోట్రు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సిసి కెమెరాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా తల్లాడ ఎస్ఐ సురేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఏసిపి మాట్లాడుతూ ఈనెల 13న తల్లాడ పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమానికి మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు, ప్రజాప్రతినిదులు, అధికారులు హాజరు కావాలన్నారు అదేవిధంగా ఈనెల 16న స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని గీతాలాపన కార్యక్రమం ఉంటుందని ఈ కార్యక్రమానికి కూడా ప్రజలు అదికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. మండలంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు కార్యక్రమాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని కోరారు తొలుత వైరా సిఐ తాటిపాముల సురేష్ మాట్లాడుతూ సిసి కెమెరాల ఆశక్యత గరించి క్షుణ్ణంగా వివరించారు మండలంలో సిసి కెమెరాలు ఏర్పాటుకు నిరంతరం ప్రజాప్రతి నిధులకు అవగాహన కల్పిస్తూ వాటి ఏర్పాటుకు కృషి చేస్తున్న తల్లాడ ఎస్ఐ సురేష్‌ను వారు అబినందించారు. ఎస్సై సురేష్ మాట్లాడుతూ యువత డ్రగ్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. చెడు వ్యసనాలకు బానిసలైతే జీవితం నాశనం అయిపోతుందని దీన్ని గుర్తెరిగి బంగారు భవిష్యత్ కోసం బాటలు వేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మిట్టపల్లి గ్రామ సర్పంచ్ మాగంటి కృష్ణయ్య, ఎంపిటిసి కనకయ్య, పంచాయతీ కార్యదర్శి సురేష్, రైతు సమన్వయ సమితి సబ్యులు శేఖర్ బాబు, మాజీ ఎంపిటిసి మాగంటి వెంకటేశ్వర్లు, మాగంటి శ్రీను, ఎముకపాటి అప్పారావు, దర్గయ్య, పోటు సురేష్, దొబ్బల సత్యనారాయణ, బూరుగు శ్రీను, మేడి నాగేశ్వరరావు, గ్రామ పెద్దలు,పోలీసుసిబ్బంది పాల్గొన్నారు.

# త్యాగాల చరిత్ర కాంగ్రెస్‌దే

## -ప్రజలను వంచిస్తున్న బిజెపి ప్రభుత్వం -సిఎల్‌పినేత భట్టి, సంబాని





**తల్లాడ, ఆగస్టు 12, ప్రభాతవార్త**

ఆనాడు మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ దేశ భవిష్యత్ గురించి ఆలోచిస్తే నేటి ప్రధాని కులమతాల మధ్య చిచ్చు పెట్టి పబ్బం గడుపుకుంటున్నారని సిఎల్‌పి నేత మల్లు భట్టి విక్రమార్క ధ్వజమెత్తారు. స్తానిక రింగ్‌రోడ్ సెంటర్‌లో డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ అధ్యక్షతన సమావేశంలో భట్టి కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న విదానాలపై ధ్వజమెత్తారు. నాటి కాంగ్రెస్ ప్రభుత్వం బహుళజాతి సంస్థలను నిర్వీర్యం చేయగా నేటి ప్రబుత్వం ప్రజలను ప్రధానంగా యువతను వంచించే విధానాలను అవలంబిస్తూ యువత కోసం ఎలాంటి కార్యక్రమాలు చేపట్టడం లేదని ఆరోపించారు బహుళ జాతి సంస్థల ఆస్తులను తమ జాబేదార్లకు అప్పగించి పేదలపై బారాలు మోపుతూ ఆజాదీకా యాత్ర పేరుతో ప్రజలను వంచించటం కోసం కృషి చేస్తుందని విమర్శించారు ఆనాడు భగత్‌సింగ్ ఇంక్విలాబ్ జిందాబాద్ అనే నినాదంతో దేశం కోసం ప్రాణత్యాగం చేస్తే నేటి ప్రభుత్వం భవిష్యత్ గురించి మరిచిపోయి డిజీల్, పెట్రోల్ ధరలు పెంచిందని ఆరోపించారు మాజీ మంత్రి సంబాని చంద్రశేఖర్ మాట్లాడుతూ ఇందిరాగాంధీ గరబీహఠావో పేరుతో ఇందిరాగాంధీ హయాంలో చేసిన కార్యక్రమాలు చరిత్రలో నిలిచిపోగా నేటి ప్రబుత్వం హింస ద్వారానే రాజ్యాధికారం రావాలని కుట్ర పన్నుతుందని ఆరోపించారు. దేశ చరిత్రలో కాంగ్రెస్‌కు ప్రజల మధ్య ఆదరణ ఉండగా దానిని రూపుమాపటం కోసం బిజెపి ప్రభుత్వం కుట్రలు చేస్తుందని ఆరోపించారు. సమావేశంలో మాజీ ఎంఎల్‌సి పోట్ల నాగేశ్వరరావు, దగ్గుల రఘుపతిరెడ్డి, కాపా సుధాకర్, కాపా అప్పయ్య,కాపా రామారావు, చిత్తలూరి రమేష్, రవీందర్, బూక్యా అంజయ్య, కటికి నరసింహారావు, కటికి కిరణ్, ఎర్రి కృష్ణమూర్తి,కల్లూరు అధ్యక్షులు దుర్గా ప్రసాద్ స్వాగతం పలికారు.

# స్వతంత్ర భారత వజ్రోత్సవాలలో యువజనులు భాగస్వాములు కావాలి

## దేశభక్తిని ప్రతి ఒక్కరు గర్వంగా చాటిచెప్పాలి





**కామేపల్లి, ఆగస్టు 12 ప్రభాతవార్త:**

దేశభక్తిని ప్రతి ఒక్కరు గర్వంగా చాటిచెప్పాలని బిజెపి ఓబిసి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి వేముల వెంకటనారాయణ, జిల్లా అధ్యక్షులు టేకుమట్ల వీరు గౌడ్,మండల పార్టీఅధ్యక్షులు జర్పుల రామారావు,గిరిజన మోర్చా రాష్ట్ర భూ సంరక్షణ కన్వీనర్ భూక్యా శ్రీనునాయక్, జిల్లా నాయకులు జాలె శ్రీనుయాదవ్ పిలుపునిచ్చారు.కామేపల్లి మండలం జాస్తిపల్లి, ముచ్చర్ల, సాతానిగూడెం, వడ్డుగూడెం, పండితాపురం,ముచర్ల క్రాసురోడ్డులలో స్వతంత్ర భారత వజ్రోత్సవాలు విజయవంతం కోరుతూ శుక్రవారం బిజెపి ఆధ్వర్యంలో వేముల వెంకటనారాయణ సారథ్యంలో భారీ మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూ స్వతంత్ర భారత వజ్రోత్సవాలలో యువజనులు భాగస్వాములు కావాలని అన్నారు.అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ దేశభక్తి తద్వారా చాటిచెప్పాలని కోరారు.ప్రతి ఇంటిపై జెండాను కట్టి ప్రదర్శించాలని కోరారు.ఈనెల 16న ఉదయం 11.30 గంటలకు స్వతంత్ర భారత వజ్రోత్సవాలలో భాగంగా నిర్వహిస్తున్న సామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ ర్యాలీలో జిల్లా నాయకులు వేల్పుల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థలకు నిధులు కేటాయించాలి

**ప్రభాతవార్త, ప్రతినిధి, హన్మకొండ:**

స్థానిక సంస్థలను అభివృద్ధి చేయటానికి నిధులు కేటాయించే విషయంలో శుక్రవారం నిజామాబాద్, కామారెడ్డి ఎమ్మెల్సీ కవిత రాష్ట్ర పంచాయితీ రాజ్ శాఖామంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుతో సమావేశమై చర్చించారు. రాష్ట్రంలో మరింత అభివృద్ధి జరగాలంటే స్థానిక గ్రామ పంచాయితీలు బలోపేతం కావాలని వాటికి కావాల్సిన నిధులుసమకూర్చాలన్నారు. కేసీఆర్ స్థానిక సంస్థలను, గ్రామ పంచా యితీలను బలోపేతం చేయడమే లక్ష్యంగా సంసిద్ధంగా ఉన్నారన్నారు.




## ఔషధ మొక్కలు నాటి, జాతీయ పతాకాలను ఎగురవేసిన చైర్మన్‌లు



**నేలకొండపల్లి, ఆగస్టు 12 ప్రభాతవార్త:**

75 ఏళ్ళ స్వతంత్ర్య భారత వజ్రోత్సవ ద్విస్వప్తాహ వేడుకలలో భాగంగా శుక్రవారం నేలకొండపలి ్ల లోని వివిద దేవాలయాల ప్రాంగణాలలో ఔషద మొక్కలు నాటడం, జాతీయ పతాకాలను ఎగురవేసారు. శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయం ప్రాంగణం నందు ఆదేవాలయం చైర్మన్ రాయపూడి శ్రీనివాసరావు, ఉత్తరేశ్వరస్వామి దేవాలయం ప్రాంగణం నందు ఆదేవాలయం చైర్మన్ రాజపుత్ర శ్రీనివాససింగ్, శ్రీభీమేశ్వరస్వామి దేవాలయం ప్రాంగణం నందు ఆదేవాలయం చైర్మన్ బాజా నాగేశ్వరరావు, శ్రీరాజగోపాలస్వామి దేవాలయం ప్రాంగణం నందు ఆదేవాలయం చైర్మన్ కూరాకుల నాగేశ్వరరావు ఔషద మొక్కలు నాటారు. అలాగే, జాతీయ త్రివర్ణ పతాకాలను వారు ఎగురవేసారు. ఈ కార్యక్రమంలో దేవాదాయశాఖ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పి.నారాయణాచార్యులు, ఆయా దేవాలయాల అర్చకులు తూపురాణి మధుసూదనాచార్యులు, ముడుంబై రామానుజాచార్యులు, తాటిపాముల లక్ష్మీనర్సింహశాస్త్రీ, శివయ్య, దేవాదాయశాఖ జూనియర్ అసిస్టెంట్ లక్ష్మీకళ్యాణీ, సిబ్బంది చింతేటి కృష్ణ, పగిళ్ళ శ్రీను, తోట సత్యం, దేశబోయిన శ్రీనివాసరావు, చొప్పర పద్మ తదితరులు పాల్గొన్నారు.

## పొంగులేటి కూతురు వివాహ పత్రికకు ప్రత్యేక పూజలు



**తిరుమలాయపాలెం ఆగస్టు 12 ప్రభాతవార్త**

మాజీ ఎంపీ టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాధురిల దంపతుల కుమార్తె స్వప్నారెడ్డి, మాజీ ఎంపీ రామసహాయం సురేందర్‌రెడ్డిల మనవడు అయిన అర్జున్‌రెడ్డితో ఈనెల 12వ తేదీన ఇండోనేషియా దేశంలో వివాహం జరుగుతున్న సందర్భంగా ఈనెల 17న ఖమ్మంలోని ఎస్ఆర్ గార్డెన్స్‌లో రిసెప్షన్ వేడుకకు హాజరు కావాలని మండల రైతు బంధు సమితి కన్వీనర్ కిమ్స్ హాస్పిటల్ డైరెక్టర్ శివరామకృష్ణ, ఖమ్మం కార్పొరేటర్ దొడ్డ నగేష్ ఆధ్వర్యంలో వివాహ పత్రికలకు పిండిప్రోలు గ్రామంలోని శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామాల్లో పొంగులేటి శ్రీనివాసరెడ్డి అభిమానులకు సానుభూతిపరులకు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఎంతో ప్రజాదరణ ఉన్న మంచి వ్యక్తని ఆయన ప్రతి ఒక్కరికి సేవ చేస్తూ ప్రజల మన్ననలు పొందారని అన్నారు. ఈ సందర్భంగా కార్డు అందనివారు, అందినవారు ప్రతి ఒక్కరు హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పులుగుజ్జు వెంకటేశ్వర్లు, సిపిఎం నాయకులు చల్లా వెంకటేశ్వర్లు, పి.సుధాకర్, టిఆర్ఎస్ నాయకులు దొడ్డ గురవయ్య, జాల కిరణ్, మల్లెబోయిన యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## జోషిని పరామర్శించిన తమ్మినేని వీరభద్రం

స్తంభాద్రి ఆగస్టు 12 ప్రభాతవార్త



కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై.విక్రమ్ తండ్రి వై.జోషిని శుక్రవారం ఖమ్మం నగరంలోని విక్రమ్ నివాసంలో సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం పరామర్శించారు. బోనకల్లు మండలం రావినూతలలో పార్టీ సానుభూతిపరులుగా జోషి ఉన్నారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో హైదరాబాద్‌లో చికిత్స పొందుతున్నారు. ఆయన ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని, పూర్తి ఆరోగ్యవంతులవ్వాలని కోరారు. పరామర్శించిన వారిలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్, జిల్లా నాయకులు వై.విక్రమ్, ఎం.ఎ.జబ్బార్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు అండగా ఉంటాను : నగర మేయర్

కార్పొరేషన్ ఆగస్టు 12 ప్రభాతవార్త

ఖమ్మం కార్పొరేషన్‌లో పనిచేస్తున్న డిఆర్ఎఫ్ టీం ఔట్‌సోర్సింగ్ సిబ్బంది వెంకటేష్, ప్రదీప్‌లు గురువారం మృతిచెందగా వారి మృతదేహాలను ఖమ్మం మార్చురీలో అమర్చారు. కాగా నగర మేయర్ పునుకొల్లు నీరజ శుక్రవారం మార్చురీ గదికి వెళ్లి మృతదేహాలను సందర్శించారు. ప్రాణాలు కోల్పోయిన మృతుల కుటుంబాలకు ప్రభుత్వం తరుపున రావాల్సిన సహాయం త్వరగా అందేట్లుగా చూస్తానని మృతుల కుటుంబాలకు ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మేయర్‌తో పాటు సుడా ఛైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శులు బాగం హేమంతరావు, సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శులు నున్నా నాగేశ్వరరావు, సిపిఐ(ఎం.ఎల్)ప్రజాపంథా జిల్లా కార్యదర్శులు గోకినపల్లి వెంకటేశ్వరరావు, కార్మిక సంఘం నాయకులు, ఇతర నాయకులు పాల్గొన్నారు.



## పనిప్రదేశాల్లో రక్షణను అనుక్షణం పర్యవేక్షించాలి

**- ఫ్రంట్‌లైన్ సూపర్వైజర్ల స్ట్రక్చర్ ట్రైనింగ్ ముంగింపు కార్యక్రమంలో ఏరియా జీఎం జక్కం రమేష్**

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు12:

పనిప్రదేశాలలో రక్షణను అనుక్షణం పర్యవేక్షించాలని, తప్పనిసరిగా పనిప్రదేశాల్లో రక్షణ పరికరాలు ధరించాలని మణుగూరు ఏరియా జీఎం జక్కం రమేష్ అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు ఏరియా పైలట్‌కాలనీలోని ఎంవీటీసీ కార్యాలయంలో జరిగిన ఫ్రంట్‌లైన్ సూపర్వైజర్ల స్ట్రక్చర్ ట్రైనింగ్ ముంగింపు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. సూపర్వైజర్లు క్షేత్రస్థాయిలో రక్షణను పరిశీలించాలని, ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉంటే ముందుగానే పసిగట్టి నివారించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ట్రైనింగ్‌లో నేర్చుకున్న అత్యాధునిక సాంకేతిక రక్షణ పద్ధతులను తమ విధుల్లో ఖచ్చితంగా పాటించాలన్నారు. మణుగూరు ఏరియాలో ప్రమాదాలు ఎప్పటికీ సున్నా స్థాయిలో ఉండేలా నిబద్ధతతో కూడిన వృత్తినైపుణ్యత ప్రదర్శించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటూ జీఎం డి.లలిత్‌కుమార్, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ అబ్దుల్ షబ్బీరుద్దీన్, వీటీసీ మేనేజర్ నాగేశ్వరరావు, అసిస్టెంట్ మేనేజర్ లక్ష్మణ్, టీబీజీకేఎస్ బ్రాంచి నాయకులు కోటా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



## శ్రేష్టలో అరుదైన శస్త్ర చికిత్స

**ప్రాణాలు కాపాడిన వైద్యులు**

**తక్కువ ఖర్చుతో ఆపరేషన్**

**రెండుగంటలు శ్రమకు ఫలితం**

**15 కేజీల గడ్డ తొలగింపు**

వైద్యవిభాగం ఖమ్మం ఆగస్టు 12 ప్రభాతవార్త

గత కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతు చావుబతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్న మహిళకు అరుదైన శస్త్ర చికిత్స నిర్వహించి వైద్యులు ప్రాణాలు కాపాడిన సంఘటన శుక్రవారం వెలుగులోకి వచ్చింది. ఖమ్మం నగరంలోని ఎన్.ఎస్.టి. రోడ్డులో ప్రముఖ శ్రేష్టా మల్టీస్పెషాల్టీ వైద్య శాలలో వైద్యులు పరీక్షలు జరిపి రెండుగంటల శ్రమకు ఫలితం దక్కింది. మహబూబాబాద్ జిల్లా దోర్నకల్లు మండలానికి చెందిన సునీత (40) అనారోగ్యంబారిన పడింది. కుటుంబ సభ్యులు వివిధ ఆసుపత్రుల చుట్టూ తిరిగినా ప్రయోజనం లేకుండా పోయింది. సదరు మహిళకు కడుపులో సుమారు 15 కేజీల గడ్డ ఏర్పడింది. శ్రేష్ట వైద్యశాల వైద్యులు డాక్టరు కిలారి సునీల్ సమయస్ఫూర్తితో పరీక్షల అనంతరం కడుపులో ఉన్న గడ్డ ఉందని కుటుంబసభ్యులకు సూచించారు. పేద కుటుంబానికి చెందిన ఆమె చికిత్సకు లక్షలు ఖర్చయ్యే చికిత్సకు స్వల్ప ఖర్చుతో శస్త్రచికిత్స చేసి కుటుంబ సభ్యుల అనుమతి మేరకు ఆమె కడుపులో నుండి 15 కేజీల గడ్డను బయటకు తీసి ప్రాణం పోశారు. వైద్యులు కిలారి సునీల్ మాట్లాడుతూ పేద ప్రజలకు అన్ని రకాల నాణ్యమైన వైద్యాన్ని అందించటమే తమ ఆసుపత్రి లక్ష్యమని పేర్కొన్నారు. ఈ బృందంలో జనరల్ సర్జన్ డాక్టర్ రామ్, మత్తు డాక్టర్ కిలారి ఉదయ్ సిబ్బంది క్రిష్టవరప్రసాద్ గ్రామీణ వైద్యులు ఉమేష్ పాల్గొన్నారు.





## గిరిజన కార్మికుల వేతనాలు వెంటనే విడుదల చేయాలి

**- గిరిజన కార్మికుల న్యాయమైన కోర్కెలు అమలు చేయాలి**

**- కలెక్టర్ ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలి**

**- సిఐటియు డిమాండ్**

భద్రాచలం ప్రభాతవార్త :

గత నాలుగు రోజులు నుంచి నిరవధిక సమ్మె చేస్తున్న హాస్టల్ డైలీ వేజ్ ఔట్సోర్సింగ్ కార్మికులు శుక్రవారం ఐటిడిఏ కార్యాలయాన్ని ముట్టడించారు. చర్ల రోడులోని ఎంపీడీఓ కార్యాలయం నుండి భారీ ప్రదర్శనగా వందలాది మంది కార్మికులు ఐటిడిఏ కార్యాలయానికి చేరుకొని సుమారు నాలుగు గంటల పాటు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి సిఐటియు రాష్ట్ర కార్యదర్శి, హాస్టల్ డైలీ వేజ్, ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.మధు మాట్లాడారు. గిరిజన కార్మికుల ఆకలి బాధలు గిరిజన ఎమ్మెల్యేలకు, గిరిజన సంక్షేమ శాఖ మంత్రికి పట్టదా అని ప్రశ్నించారు. జూలై 8వ తేదీన ప్రభుత్వ విప్ రేగ కాంతారావు, జిల్లా కలెక్టర్ అనుదీప్ ఇచ్చిన హామీ ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. 14 నెలలుగా గిరిజన కార్మికులు జీతాలు లేక ఆకలితో అలమటిస్తుంటే గిరిజన సంక్షేమానికి కేంద్రమైన ఐటిడిఏ అధికారులు ఎందుకు పట్టించుకోవడంలేదని ప్రశ్నించారు. జిల్లాలోని గిరిజన ప్రజాప్రతినిధులు ఎందుకు నోరు మెదపడం లేదో సమాధానం చెప్పాలని సిఐటియు నిలదీసింది. అధికారులకు, ఎమ్మెల్యేలకు, ఎంపీలకు నెలనెల జీతాలు చెల్లిస్తున్న ప్రభుత్వం గిరిజన కార్మికులకు మాత్రం మొండి చేయి చూపుతోందని విమర్శించారు. వేతనాలు చెల్లించేంతవరకు నిరవధిక సమ్మెను కొనసాగిస్తామని సిఐటియు స్పష్టం చేసింది. కార్మికులుగా పనిచేసే మరణించిన వారి కుటుంబంలో ఒకరిని డైలీ వర్కర్‌గా తీసుకోవాలని, డిమాండ్ చేశారు. ప్రతి నెల మొదటి వారంలో వేతనాలు ఇవ్వాలని, రెండు జతల యూనిఫాం బట్టలు ఇవ్వాలని, కార్మికుల సమస్యలపై చర్చించేందుకు ప్రతి రెండు నిలలకు ఒకసారి కార్మిక నాయకులు అధికారులతో జాయింట్ మీటింగ్ నిర్వహించాలని బి.మధు డిమాండ్ చేశారు. మున్సిపల్ పరిధి పేరుతో కొంతమంది 6000 వేతనంకోత పెడుతున్నారని ఇది అన్యాయమని విమర్శించారు. ఏజెన్సీ ప్రాంత కార్మికులకు 21690 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏజే రమేష్ మాట్లాడుతూ సమ్మె పట్ల ఐటిడిఏ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదని హెచ్చరించారు. గిరిజన సంక్షేమం గురించి గొప్పలు చెప్పే టీఆర్ఎస్ ప్రభుత్వం 14 నెలలుగా ఎందుకు వేతనాలు చెల్లించడం లేదు సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. ధనిక రాష్ట్రమని గొప్పలు చెబుతూ కార్మికులను పస్తులు ఉంచుతున్నారని విమర్శించారు. వేతనాల సమస్య పరిష్కారం అయ్యేంతవరకు సమ్మె కొనసాగుతుందని తెలిపారు. సమ్మెను విచ్ఛిన్నం చేయటానికి కొందరు టీచర్లు, ప్రధానోపాధ్యాయులు, వార్డెన్లను ఉపయోగించి ఐటీడీఏ అధికారులు ఒత్తిడి చేస్తున్నారని ఎటువంటి బెదిరింపులకు పాల్పడితే టీచర్లను కూడా పాఠశాలల్లోకి అనుమతించకుండా అడ్డుకుంటామని సిఐటియు నేతలు హెచ్చరించారు.

**-సమస్యలపై రేపు డిడితో చర్చలు**

**-ఏ.టి.డబ్ల్యూ.ఓ ప్రకటన**

ధర్నా సందర్భంగా ఐటీడీఏ ఏ.టి.డబ్ల్యూ.ఓ పూనమ్ నరసింహారావు వినతి పత్రాన్ని తీసుకున్నారు. ఆగస్టు 13వ తేదీన ఐటిడిఏ డిడితో చర్చలు జరిపిస్తామని లిఖితపూర్వక హామీ ఇస్తామని డైలీ వేజ్ కార్మికులకు కూడా మూడ నెలల వేతనాలు చెల్లింపుకు నిర్దిష్టమైన హామీ ఇస్తున్నామని సమ్మె విరమించాలని ఏ.టి.డబ్ల్యూ.ఓ విజ్ఞప్తి చేశారు. డిడితో చర్చలు అనంతరమే సమ్మె విరమింపుపై తుది నిర్ణయం ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ ప్రకటించింది. నాలుగు గంటల పాటు జరిగిన ధర్నాకి యూనియన్ జిల్లా కార్యదర్శి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కే.బ్రహ్మాచారి అధ్యక్షత వహించగా సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం.డి.అప్పారావు, జిల్లా ఉపాధ్యక్షులు పెద్దల శ్రీనివాస్, ఇల్లందు నియోజకవర్గ కన్వీనర్ ఎస్వీనబి జిల్లా కమిటీ సభ్యులు టి.కృష్ణ, మర్లపాటి రేణుక, హాస్టల్ వర్కర్స్ యూనియన్ నాయకులు హీరాలాల్, కౌసల్య, పాయం ముత్తయ్య, ఈసం పద్మ, మంగమ్మ, సమ్మక్క, అజిత, లక్ష్మి, జలంధర్, జయమ్మ, సత్యనారాయణ, రాములమ్మ, వీరభద్రం, జోడే లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

